www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:01, గురువారం, 07.12. 2023

## వికలాంగురాలికి తొలి ఉద్యోగం

- రేవంత్ రెడ్డి అభయహస్తం
- సీఎం ప్రమాణ స్వీకారానికి రజినీకి ఆహ్వానం
- ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగం ఇవ్వనున్నట్లు టీపీసీసీ వెల్లడి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువదీరనుంది. ఈ నేపథ్యంలో తొలి ఉద్యోగం హైదరాబాద్ నాంపల్లికి చెందిన దివ్యాంగురాలు రజినీ అనే అమ్మాయికి ఇవ్వనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నుంచి ఆమెకు ఆహ్వానం అందింది. శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన జాబ్ గ్యారెంటీలో భాగంగా ఆయన ప్రమాణ స్వీకారం చేయగానే ఆ యువతికి జాబ్ ఇవ్వనున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఆమెకు

..మిగతా 2 లో







# అంతఃకరణ శుద్ధితో..!!

### ప్రజా ప్రభుత్వానికి నేడు ప్రమాణ స్వీకారం

- మధ్యాహ్నం 1.04 నిమిషాలకు సీఎంగా రేవంత్ ప్రమాణం
- ఆ వెంటనే ఆరు గ్యారెంటీలపై సంతకం
- ఎల్బీ స్టేడియంలో ప్రమాణస్వీకారానికి భారీగా ఏర్పాట్లు
- కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు, పలువురు సీఎంలకు ఆహ్వానాలు
- మాజీ సీఎం చంద్రబాబు నాయుడుకు ఆహ్వానం
- అమరవీరుల కుటుంబాలకు ప్రత్యేక పిలుపు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణం చేయనున్నారు. ఎల్బీ స్టేడియం వేదికగా ఆయన మధ్యాహ్నం ఒంటిగంటా నాలుగు నిమిషాలకు ప్రమాణం చేయనున్నారు. గవర్నర్ తమిళసై ఆయనతో ప్రమణాం చేయిస్తారు. ఈ మేరకు ఎల్బీ స్టేడియంలో భారీగా ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను సిఎస్ శాంతికుమారి, పోలీస్ అధికారులు పరిశీలించారు. రేవంత్ పేరును కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసిన దరిమిలా దివంతగ వైఎస్ సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ.. ఎల్బీస్టేడియంలో ప్రమాణం చేయబోతున్నారు. అలాగే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం చేయబోతున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో మలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేయబోతున్నారు. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేసారు. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియా తదితరులను కలిసి ప్రమాణస్వీకారానికి ఆహ్వానించారు. సోమవారం జరిగిన సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు చెప్పిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న అధిష్ఠానం రేవంత్‌ను సీఎల్పీ నేతగా ఎంపిక చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ దిల్లీలో ప్రకటించారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని జోరుగా ప్రచారం జరిగినప్పటికీ, కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో కొంత ప్రతిష్టంభన కొనసాగుతూ వచ్చింది. గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌లో సమావేశమైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా

..మిగతా 2 లో


## ఎంపీ పదవికి రేవంత్ రాజీనామా

- స్పీకర్ ఓంబిర్లాకు రాజీనామా లేఖ అందచేత
- బీజేపీకి చెందిన మరో పదిమంది ఎంపీల రాజీనామా
- వారంతా ఆయా రాష్ట్రాల ఎమ్మెల్యేలుగా ఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 : తెలంగాణ సీఎంగా ఎంపికైన సీఎల్పీ నేత, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పీకర్ ఓంబిర్లా ను కలిసి ఎంపీ పదవికి రాజీనామా చేశారు. స్పీకర్‌ని కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. నేడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ఎంపీ పదవికి రేవంత్‌రెడ్డి రాజీనామా చేశారు. మంగళవారం కాంగ్రెస్ హై కమాండ్ సీఎం అభ్యర్థిగా రేవంత్‌రెడ్డిని ప్రకటించడంతో హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఏఐసీసీ అగ్రనేతలతో తన క్యాబినేట్ కూర్పుపై చర్చించినట్లు సమాచారం. అనంతరం కాంగ్రెస్ ముఖ్య నేతలను కలిసి తన ప్రమాణ స్వీకారానికి రావాలని ఆహ్వానించారు. సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కి సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే బీజేపీలో కీలక పరిమాణం

..మిగతా 2 లో

## పీవోకే మనదే



- జమ్ము కశ్మీర్ కు రాష్ట్ర హోదా
- ఆ దిశగా కేంద్రం కీలక అడుగులు
- పార్లమెంటులో అమిత్ షా కీలక ప్రకటన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :**

జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసి అక్కడ అసెంబ్లీని ఏర్పాటు చేసేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే 'జమ్మూకశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) బిల్లు 2023', 'జమ్మూకశ్మీర్ రీఆర్గనైజేషన్ (సవరణ) బిల్లు 2023'ను కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టగా.. వాటికి దిగువసభ బుధవారం ఆమోదం తెలిపింది. ఈ బిల్లుల్లో పునర్విభజన తర్వాత శాసనసభ నియోజక వర్గాల సంఖ్య ఎలా ఉండనుంది? రిజర్వేషన్ల అమలు ఎలా? వంటి అంశాలను పొందుపర్చారు. వీటిపై లోక్‌సభలో రెండు రోజుల పాటు చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. బిల్లుల్లోని కీలక అంశాలను సభకు వెల్లడించారు.

గతంలో జమ్మూకశ్మీర్‌లో శాసనసభ నియోజకవర్గాల సంఖ్య 83 ఉండగా.. తాజా బిల్లులో దాన్ని 90కి పెంచాలని ప్రతిపాదించారు. ఇంతకుముందు కశ్మీర్ డివిజన్‌లో 46, జమ్ము డివిజన్‌లో 37 స్థానాలు ఉండేవి. తాజా బిల్లులో కశ్మీర్ డివిజన్‌లో అసెంబ్లీ స్థానాలను 47, జమ్ము డివిజన్‌లో 43కు పెంచినట్లు అమిత్ షా వెల్లడించారు. ఇక పాక్ ఆక్రమిత కశ్మీర్ (POK) మన దేశంలో భాగమేనని ఆయన అన్నారు. అందుకే, అక్కడ కూడా 24 స్థానాలను రిజర్వ్ చేసినట్లు ప్రకటించారు. ఇక, కశ్మీర్‌లో రెండు స్థానాలను కశ్మీర్ నుంచి వలసవెళ్లినవాళ్లు, ఒక స్థానాన్ని పాక్ ఆక్రమిత కశ్మీర్ నుంచి వచ్చి స్థిరపడినవారికి రిజర్వ్ చేసినట్లు అమిత్ షా తెలిపారు. తొలిసారిగా ఎస్సీ/ఎస్టీ కమ్యూనిటీలకు 9 స్థానాలు కేటాయించినట్లు పేర్కొన్నారు.

**కశ్మీర్ బిల్లులతో వారికి న్యాయం..**

"70 ఏళ్లుగా అన్యాయానికి, అవమానాలకు

..మిగతా 2 లో



## ఫలితాలను చూసి నిరాశపడొద్దు

- రాజకీయాల్లో గెలుపోటములు సహజం
- బీఆర్ఎస్‌కు ఇది తాత్కాలిక స్పీడ్ బ్రేక్ మాత్రమే
- పోరాటాల నుంచి వచ్చిన పార్టీ ఒడిదొడుకులు కొత్తేమి కాదు
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి, నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజాగొంతుకై పోరాడతామని స్పష్టం చేశారు. సిరిసిల్ల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్న కేటీఆర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని భరోసా ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. సిరిసిల్లా నియోజకవర్గంలో ప్రజలను ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసిన అభివృద్ధి, స

..మిగతా 2 లో

## 10 మంది బీజేపీ ఎంపీల రాజీనామా

### ఇటీవల ఎమ్మెల్యేలుగా విజయం ... అందుకే పదవులకు రిజైన్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

భారతీయ జనతా పార్టీకి చెందిన 10 మంది ఎంపీలు తమ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 12 మంది బీజేపీ నేతలు విజయం సాధించారు. వీరిలో పది మంది బీజేపీ ఎంపీలు తమ లోక్ సభ సభ్వతానికి బుధవారం రాజీనామా చేశారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కాలు పెట్టేందుకు ఎంపీ పదవికి కాషాయ పార్టీ నేతలు రాజీనామా చేస్తున్నారు. అయితే రాజస్థాన్ ముఖ్యమంత్రి రేసులో ఉన్న బాబా బాలక్ నాథ్, రేణుకా సింగ్ ఇంకా రాజీనామా చేయకపోవడంతో ఉత్కంఠ నెలకొంది.

బీజేపీ చీఫ్ జేపీ నడ్డా నేతృత్వంలో ఎంపీల బృందం రాజీనామాలు సమర్పించేందుకు బుధవారం స్పీకర్‌ను కలిసింది. అనంతరం 10 మంది ఎంపీలు నేడు తమ లోక్ సభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. ఈ మేరకు లోక్ సభ స్పీకర్ కు విడివిడిగా లేఖలు అందజేశారు. స్పీకర్ ను కలిసిన వారిలో రాజస్థాన్ నుండి రాజీనామా సమర్పించిన ఎంపీలలో రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్, దియా కుమారి, కిరోడి లాల్ మీనా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి గోమతి సాయి, అరుణ్ సావో ఉన్నారు. మధ్య ప్రదేశ్ నుంచి నరేంద్ర తోమర్, ప్రహ్లాద్ పటేల్, రాకేష్ సింగ్, ఉదయ్ ప్రతాప్ సింగ్, రితీ పాఠక్ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ నుంచి ముగ్గురు బీజేపీ ఎంపీలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయగా, ఒక్కరూ కూడా విజయం సాధించలేదని తెలిసిందే.

## బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది

- మాకు 56 మంది ఎమ్మెల్యేల సపోర్ట్ ఉంది
- సింహం త్వరలోనే బయటకు వస్తుంది
- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేసీఆర్ ను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రగతి భవన్ నుంచి సైలెంట్‌గా వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆయన మీడియా ముందుకి కూడా రాలేదు. దీంతో కేసీఆర్ అలిగారంటూ, రకరకాల వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. జనగామ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి సంతాప సభలో పాల్గొన్న సందర్భంగా కడియం శ్రీహరి ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గందరగోళంలో ఉన్నారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం పెద్ద ఇబ్బంది కాదని తెలిపారు. కేసీఆర్ సింహాలా బయటకు వస్తారని అన్నారు.


అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 39 సీట్లు వచ్చాయని అన్నారు. మిత్ర పక్షం అయిన ఎంఐఎం పార్టీకి 8 సీట్లు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై బీజేపీ వ్యతిరేకంగా ఉండడంతో వారి బలం కూడా తమకే కలుస్తుందని అన్నారు. అందరి సీట్లు కలిపితే తమకు 56 సీట్లు వస్తాయని అన్నారు. సింహం రెండడుగులు

..మిగతా 2 లో






# నూతన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించండి



- గవర్నర్‌ను కోరిన కాంగ్రెస్ నేతలు
- రాజ్ భవన్‌లో గవర్నర్ తో భేటీ
- సీఎం రేవంత్ రెడ్డిగా ఖరారైనట్లు లేఖ సమర్పణ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని గవర్నర్ తమిళసైని కాంగ్రెస్ నేతలు కోరారు. ఈ క్రమంలో రాజ్‌భవన్‌కు వెళ్లిన కాంగ్రెస్ నేతల బృందం రేవంత్‌ను సీఎల్పీ నేతగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన లేఖను గవర్నర్‌కు సమర్పించారు. ఈ సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్, మల్లు రవి తదితర కాంగ్రెస్ నేతలు ఉన్నారు. మరోవైపు రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారోత్సానికి ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు చకచక జరగుతున్నాయి. రేపు మధ్యాహ్నం ఎల్బీ స్టేడియంలో కొత్త ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. సీఎంతో పాటు 9 నుంచి 18 మంది మంత్రులుగా ప్రమాణం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఉదయం పదిన్నరకు ప్రమాణం చేస్తారని తొలుత నిర్ణయించినా ఆ తర్వాత స్వల్ప మార్పులు చేశారు. రేపు మధ్యాహ్నం ఒంటి గంటా 28 నిమిషాలకు రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయనున్నారు.

ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, ఉన్నతాధికారులు పరిశీలించారు. అధికారులతో పాటు కాంగ్రెస్ నేతలు మల్లు రవి, మహేశ్‌కుమార్‌గౌడ్, అంజనీకుమార్, వసంతకుమార్, కిరణ్‌కుమార్‌రెడ్డి సహా పార్టీలోని సీనియర్ నేతలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారానికి పెద్దఎత్తున జనం తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకనుగుణంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రముఖుల రాక, పెద్దఎత్తున జనం తరలిరానుండటంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. గురువారం జరగబోయే ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి ఏఐసీసీ నేతలను ఆహ్వానించడానికి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను కలిసి స్వయంగా ఆహ్వానించారు. సీఎం ప్రమాణ స్వీకారోత్సవానికి మరికొందరు నాయకులను ఆహ్వానించారు. వీరిలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, జాతీయ కాంగ్రెస్ నేతలు, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఏపీ సీఎం జగన్, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, రాష్ట్ర రాజకీయ ప్రముఖులందరిని ఆహ్వానించారు.

# అంత:కరణ శుద్ధితో..!!



మొదటిపేజీ తరువాయి

సీఎల్పీ ఎంపిక నిర్ణయాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు అప్పగిస్తూ సోమవారం ఏక వాక్య తీర్మానం చేశారు. దీన్ని భట్టి విక్రమార్క, సీతక్కతోపాటు పలువురు ఎమ్మెల్యేలు బలపరిచారు. సీఎల్పీ తీర్మానాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అధిష్ఠానానికి చేరవేశారు. దీనిపై మంగళవారం సుదీర్ఘంగా చర్చించిన అగ్ర నేతలు రేవంత్‌ను సీఎంగా ఎంపిక చేశారు. మంత్రివర్గంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. దీనిపై చర్చించేందుకు రేవంత్‌ను కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీకి రావాలని సూచించింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. అంచెలంచెలుగా రాజకీయంగా ఎదిగిన రేవంత్ రెడ్డి అనతికాలంలోనే సిఎం కాబోతున్నారు. తక్కువ కాలంలో రాజకీయంగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించబోతున్నారు.ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ సభాపక్ష నేత రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. అయితే ప్రమాణ స్వీకారం సమయంలో స్వల్ప మార్పు జరిగింది. ఉదయం 10.28 నిమిషాలకు ప్రమాణం చేయాలని ముందుగా నిర్ణయించగా దానిని మధ్యాహ్నం 1.04 నిమిషాలకు మార్చారు. ఈ విషయాన్ని పార్టీ వర్గాలు వెల్లడిరచాయి. కాగా ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కూడా ప్రత్యేకంగా కలిసి ఆహ్వానం పలికారు. మరోవైపు క్యాబినెట్ కూర్పుపై చర్చ జరగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ లీ తెలిపారు. ఇదిలావుండగా రేవంత్ ప్రమాణస్వీకారానికి సంబంధించి ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రమాణస్వీకార కార్యక్రమ ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరుకావాలంటూ ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి.. రేవంత్ ఆహ్వానం పంపారు. ఆయనతో పాటు ఏఐసీసీ నేతలు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలు రాష్ట్రాల సీఎంలు, మాజీ సీఎంలు, వివిధ రాజకీయ పార్టీల నేతలకు టీపీసీసీ ఆహ్వానాలు పంపింది. వీరిలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ఏపీ సీఎం వైఎస్ జగన్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తదితరులు ఉన్నారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను రేవంతే స్వయంగా వెళ్లి ఆహ్వానించారు. వారితో పాటు కాంగ్రెస్ గెలుపులో కృషి చేసిన కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తదితర మంత్రులను ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆహ్వానించారు. వీరితోపాటు హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకూ టీపీసీసీ ఆహ్వానం పంపింది. టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, కంచె ఐలయ్యతో పాటు వివిధ కుల సంఘాల నేతలు, సినీ ప్రముఖులకు ఆహ్వానాలు వెళ్లాయి.

**ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలకు ఆదేశం**

ఎల్‌బీస్టేడియంలో గురువారం సిఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి, మంత్రి మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి సంబంధించి ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ సచివాలయంలో సమావేశం నిర్వహించి సమీక్షించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సి.ఎస్ కోరారు. ప్రమాణ స్వీకారానికి వచ్చే వారికి తగిన బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. అగ్నిమాపక యంత్రాలు, అగ్నిమాపక శకటాలను వేదిక వద్ద ఉంచాలి. వేదికను శుభ్రపరచడం, త్రాగు నీరు ఫాగింగ్ చేయడం వంటివి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. ఎల్బీ స్టేడియం వద్దకు వెళ్లే రహదారుల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అన్ని సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. అదేవిధంగా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ రవిగుప్తా, హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్యా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, ప్రిన్సిపల్ సెక్రటరీలు ఓ రిజ్వీ, శైలజా రామయ్యర్, గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్, సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ శ్రీనివాస్ రాజు, కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. తరవాత ఏర్పాట్లపై సీ.ఎస్ శాంతి కుమారి ఆధ్వర్యంలో ఎల్.బి. స్టేడియంలో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి డీజీపీ రవిగుప్తా, అడిషనల్ డీజి లు సీ.వి.ఆనంద్, శివధర్ రెడ్డి, నగరపోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్యా, ముఖ్య కార్యదర్శులు శైలజా రామయ్యర్, రిజ్వీ, జలమండలి ఎం.డి దాన కిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, సమాచార శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, రాజ్ భవన్ కార్యదర్శి సురేంద్రమోహన్ , వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు మల్లు రవి, వెం నరేందర్ రెడ్డి,అంజన్ కుమార్ యాదవ్, శ్రీమతి మున్సీ తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, ఇతర ప్రముఖులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని అన్నారు, స్టేడియంలో మంచినీటితోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొంటున్నారని, వారికి ప్రత్యేకంగా గ్యాలరీలతోపాటు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. వాహనాల పార్కింగ్, బందోబస్త్ లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఎంపి పదవికి రేవంత్ రాజీనామా

మొదటిపేజీ తరువాయి

చోటుచేసుకుంది. ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన 12 మంది బీజేపీ ఎంపీలలో గెలుపొందిన 10 మంది ఎంపీలు తమ పార్లమెంటు సభ్యత్వానికి బుధవారంనాడు రాజీనామా చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశం అనంతరం వీరు తమ రాజీనామాలు సమర్పించారు. పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేసిన ఎంపీలలో మధ్యప్రదేశ్ నుంచి గెలిచిన నరేంద్ర సింగ్ తోమర్, ప్రహ్లాద్ సింగ్ పటేల్, రాకేష్‌సింగ్, ఉదయ్ ప్రతాప్, రీతీ పాథక్, ఛత్తీస్‌గఢ్ నుంచి అరుణ్ సవో, గోమతి సాయి, రాజస్థాన్ నుంచి రాజ్యవర్ధన్ రాథోడ్, కిరోడి లాల్ మీనా ఉన్నారు. తోమర్, పటేల్ కేంద్ర మంత్రివర్గానికి కూడా రాజీనామా చేశారు. కిరోడి లాల్ మీనా రాజ్యసభకు రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి రేణుకా సింగ్, మహంత్ బాలక్‌నాథ్ కూడా లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో ముఖ్యమంత్రుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈ రాజీనామాల పర్వం చోటుచేసుకుంది.

# వికలాంగురాలికి తొలి ఉద్యోగం

మొదటిపేజీ తరువాయి

ఆహ్వానం అందించారు. ఈ మేరకు ఇప్పటికే ఆమెకు ఆహ్వానం అందించారు. ఆమెకు రేవంత్ ఇచ్చిన మాట ప్రకారం గురువారం ఉద్యోగం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నాంపల్లికి చెందిన దివ్యాంగురాలు రజినీకి మొదటి ఉద్యోగం ఇస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అక్టోబరు నెలలో ఆరు గ్యారెంటీలపై ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి దివ్యాంగ మహిళ రజినీకి ఏ ఉద్యోగం రాలేదని తన ఆవేదనను చెప్పుకుంది. తన ఆవేదనను విన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ రాగానే తొలి ఉద్యోగం ఆమెకు ఇస్తానని మాట ఇచ్చారు. ఇది రేవంత్ గ్యారెంటీ అంటూ అనంతరం ఆయనే స్వయంగా ఆరు గ్యారెంటీ కార్డులో ఆమె పూర్తి వివరాలను అడిగి నమోదు చేశారు. ఆ గ్యారెంటీ కార్డులోని ఆ స్లిప్పు తన వద్ద ఉంచుకొని డిసెంబరు 9న జరిగే ప్రమాణస్వీకారానికి ఎల్బీ స్టేడియంకు రమ్మని ఆహ్వానించారు. మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో తొలి ఉద్యోగం ఇస్తానని మాట ఇచ్చారు. అయితే పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన రజినీ ఎంత చదివినా, ప్రైవేటు కంపెనీల్లో కూడా ఉద్యోగం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయడంతో దివ్యాంగురాలు రజినీకి మొదటి ఉద్యోగం ఇస్తానని రేవంత్ రెడ్డి ఆహ్వానం పంపారు. ఆరు గ్యారెంటీలపై విస్తృతంగా ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే వాటి ఫలాలు ఎలా ఉంటాయో చక్కగా ప్రజలకు వివరించడంలో విజయం సాధించారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం, నిరుద్యోగులకు ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, మెగా డీఎస్సీ అనే వాటిపై ముఖ్యంగా ప్రచారం సాగించారు. కాంగ్రెస్ పార్టీ గెలవడంలో ముఖ్య పాత్ర పోషించింది యువతనే అని చెప్పవచ్చు.

# టీచర్ల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

- వేసవి సెలవుల్లో పూర్తిచేయాలి
- 317 జీవోతో నష్టపోయిన వారిని సొంత జిల్లాలకు తీసుకురావాలి
- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి
- తెలంగాణ నాన్ స్పౌజ్ టీచర్ల అసోసియేషన్ డిమాండ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో నిలిచిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను రాబోయే వేసవి సెలవుల్లో చేపట్టాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ నాన్ స్పౌజ్ టీచర్ల అసోసియేషన్(టీఎన్ఎస్టీఏ) నాయకులు డిమాండ్ చేశారు. సోమాజిగూడ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాణి సక్కుబాయి మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలే ఊపిరిగా ఏర్పడిన స్వరాష్ట్రంలో నిరుద్యోగ, ఉద్యోగ ,ఉపాధ్యాయ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయాలని ఆమె కోరారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంతోపాటు విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. విద్యార్థి విద్యారంగ సమస్యలను, నిరుద్యోగులకు ఊరటనిచ్చే విధంగా జాబ్ క్యాలెండర్ ను రూపొందించాలని కోరారు. 317 జీవో ప్రకారం నష్టపోయిన ఉద్యోగులందరికీ సొంత జిల్లాలకు తీసుకొచ్చే విధంగా కార్యచరణ రూపొందించాలని, అలాగే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని టీఆర్టీఎఫ్, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కావలి అశోక్ కుమార్, కటకం రమేశ్, వై అశోక్ కుమార్ , పీ నాగిరెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పాఠశాల విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కారమవ్వడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా కృషి చేయాలన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది




మొదటిపేజీ తరువాయి

వెనక్కి వేస్తోందంటే.. వేటకు సిద్ధమైనట్లేనని వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అనే సింహం త్వరలోనే బయటకు వస్తుందని చెప్పారు. ఎవరూ అధైర్యపడొద్దని కడియం శ్రీహరి ధైర్యం చెప్పారు.

**ఇటీవలే జడ్పీటీసీ పాగాల సంపత్ రెడ్డి మరణం**

బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, జెడ్పి ఛైర్మన్ పాగాల సంపత్ రెడ్డి పార్థివదేహానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నివాళి అర్పించారు. అనంతరం సంపత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి కేటీఆర్ ప్రార్థించారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పాగాల సంపత్ రెడ్డి హఠాన్మరణం బాధాకరం అన్నారు. 14 ఏళ్లు కేసీఆర్ వెంట సైనికుడిలా ఉండి పని చేశారని, సంపత్ రెడ్డి మరణం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తను కలచి వేసిందని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డి క్రియాశీలకంగా పని చేశారని, పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా నిబద్ధతతో పనిచేస్తూ విజయవంతం చేశారన్నారు. సంపత్ రెడ్డి కుటుంబానికి కేసీఆర్, పార్టీ శ్రేణుల తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంపత్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటన్న కేటీఆర్, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.

# పీవోకే మనదే




మొదటిపేజీ తరువాయి

గురైన వారికి న్యాయం చేసేందుకు ఈ బిల్లులను ప్రవేశపెడుతున్నాను. ఏ సమాజంలోనైనా వెనుకబడిన వారిని ముందుకు తీసుకురావాలి. ఈ క్రమంలో వారి గౌరవానికి ఏమాత్రం భంగం కలగకుండా చూడాలి. అదే భారత రాజ్యాంగం ప్రాథమిక ఉద్దేశం. ప్రస్తుతం చాలా మంది కశ్మీరీలు శరణార్థి శిబిరాల్లో తలదాచుకొంటున్నారు. ఈ బిల్లుతో వారికి హక్కులు, ఉద్యోగాలు, విద్యావకాశాలు, రిజర్వేషన్ల సాయంతో ఎన్నికల్లో నిలబడే అవకాశాలు వస్తాయి'' అని అమిత్‌షా వెల్లడించారు.

ఇక ప్రతిపక్షాలు కశ్మీర్‌లో ఆర్టికల్ 370 తొలగింపు తర్వాత కూడా ఉగ్రవాదం కొనసాగడంపై అడిగిన ప్రశ్నకు అమిత్‌షా స్పందించారు. ''మోదీ ప్రభుత్వం వచ్చాక పౌర మరణాల్లో 70 శాతం, భద్రతా సిబ్బంది మరణాల్లో 62శాతం తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370 తొలగింపుతో ఉగ్రవాదం అంతమైపోతుందని ఎవరూ చెప్పలేదు. వేర్పాటువాదం అంతమవుతుందని నేను చెప్పాను. 2026 నాటికి ఉగ్రవాద ఘటనలు సున్నాకు తీసుకురావడం కోసం ప్రణాళికలు రచిస్తున్నాం'' అని వెల్లడించారు.

# ఫలితాలను చూసి నిరాశపడొద్దు

మొదటిపేజీ తరువాయి

క్షేమానికే పట్టం కట్టారన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజం. అనుకోని ఫలితాలను చూసి నిరాశపడాల్సిన అవసరం లేదని పార్టీ శ్రేణులకు ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ పోరాటాల నుంచి వచ్చిన పార్టీ అని ఒడిదొడుకులు కొత్తేమి కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల పక్షాన గొంతుకై ప్రశ్నిస్తామన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం చాలా మంది కేసీఆర్ ప్రభుత్వం పోయిందా? అంటూ కాంగ్రెస్‌కు ఓటువేసిన వారు కూడా మెసేజ్‌లు పెడుతున్నారన్నారు. పవర్ పాలిటిక్స్‌లో ఏదీ శాశ్వతం కాదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఓటమికి ఎవరూ నిరాశ పడాల్సిన అవసరం లేదని, ప్రజలు కేసీఆర్‌కు కూడా రెండు సార్లు అవకాశం ఇచ్చారని గుర్తుచేశారు. తెలంగాణకు ఉన్న ఏకైక గొంతు కేసీఆర్ అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను వదులుకోరన్నారు. ప్రస్తుతం ఇది తాత్కాలిక స్పీడ్ బ్రేకర్ మాత్రమే అని, ఇది స్వల్ప కాలం మాత్రమే ఉంటుందన్నారు. సిరిసిల్లలో ఓటుకు డబ్బులు, ముందు పంచనని మాట ఇచ్చానని.. ఆ మాటను నిలబెట్టుకున్నానన్నారు. ప్రజలు కూడా తన విశ్వాసాన్ని నిలబెట్టారని వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు చెబుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.

"సిరిసిల్ల ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా నన్ను గెలిపించారు. అందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు. బీఆర్ఎస్‌కు ప్రస్తుతం ఇది తాత్కాలిక స్పీడ్ బ్రేకర్ మాత్రమే. తెలంగాణకు ఉన్న ఏకైక గొంతు కేసీఆర్. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను వదులుకోరు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమే ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి, నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తాము". కేటీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్


# పుష్ప కేశవ.. వెకిలి పని వేధింపులతో జూనియర్ ఆర్టిస్ట్ సూసైడ్

కేసు నమోదు చేసిన పోలీసులు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** 'పుష్ప' సినిమాలో అల్లు అర్జున్ పక్కన సహాయ నటుడి పాత్ర పోషించిన జగదీశ్ (కేశవ) పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఓ జూనియర్ ఆర్టిస్టు మరో వ్యక్తితో ఉండగా జగదీశ్ ఫొటోలు తీసి వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని జగదీశ్ బెదిరించినట్లుగా ఆరోపణ. బెదిరింపులకు పాల్పడిన జగదీశ్ ను పంజాగుట్ట పోలీసులు బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. జగదీశ్ వేధింపులతో పంజాగుట్ట పరిధిలో నివాసం ఉంటున్న ఓ మహిళ (జూనియర్ ఆర్టిస్టు) గత నెల 29న ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు మహిళ ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మహిళ గత నెల 27న ఓ వ్యక్తితో ఉన్న సమయంలో ఆమెకు తెలియకుండా జగదీశ్ ఫొటోలు తీశాడు. ఆ తర్వాత ఆమెను బెదిరించాడు. దీంతో మనస్తాపానికి గురైన మహిళ ఉరేసుకొని ఆత్మహ చేసుకుంది. ఈ కేసులో అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్న బండారు జగదీశ్ ను ఇవాళ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఆత్మహత్య చేసుకున్న మహిళతో గతంలో జగదీశ్ కు సినీ రంగంలో పరిచయం ఉందని పోలీసులు తెలిపారు.

# కెన్యాకు భారత్ రుణం రూ. 2084 కోట్ల వితరణ



**విశాలభారతి:** ప్రధాని మోడీ కెన్యా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఆఫ్రికాకు అధిక ప్రాధాన్యత, గత దశాబ్దంలో మిషన్ మోడ్‌లో ఆ ఖండంతో దాని సంపూర్ణ సంబంధాలను విస్తరించిందని అన్నారు. "కెన్యా అధ్యక్షుడు రూటో భారత పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా ఆఫ్రికాతో మన బంధం కొత్త ఊపునిస్తుందని విశ్వసిస్తున్నాను" అని ఆయన అన్నారు. కెన్యా తన వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడానికి భారతదేశం 250 మిలియన్ డాలర్లను క్రెడిట్ లైన్ ఆఫ్ క్రెడిట్‌గా అందిస్తుందని ప్రధాని చెప్పారు. ఇండోపసిఫిక్ గురించి ప్రస్తావిస్తూ, ఈ ప్రాంతంలో భారత్, కెన్యాల మధ్య సన్నిహిత సహకారం ఉమ్మడి ప్రయత్నాలను ముందుకు తీసుకువెళుతుందని మోడీ అన్నారు. ఉగ్రవాదం మానవాళి ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన సవాలు అని భారత్, కెన్యాలు అభిప్రాయపడుతున్నాయని, రెండు పక్షాలూ ఈ నిర్ణయం తీసుకున్నాయని చెప్పారు.

# అంబేద్కర్ గొప్ప న్యాయవాది

- **అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గుండు ముత్తయ్య గౌడ్**



**భువనగిరి, విశాల భారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం ఎంఆర్పీఎస్ ఎస్సీ కాలనీలో బుధవారం రోజు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , టియుడబ్ల్యూజే (143) రాష్ట్ర కార్యదర్శి అంబేద్కర్ విగ్రహ దాత గుండు ముత్తయ్య గౌడ్ , బీసీ హక్కుల సాధన కమిటీ జిల్లా అధ్యక్షులు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీష్ మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయోధులు , రాజ్యాంగ నిర్మాత , దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. డిసెంబర్ 6న రేపు ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి ని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో జరుపుకోవాలన్నారు. గుండు ముత్తయ్య మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14 , 1956 డిసెంబర్ 6 ప్రముఖ భారతీయ న్యాయవాదిగా , ఆర్థిక శాస్త్రవేత్తగా , రాజకీయ నేతగా , సంఘసంస్కర్తగా , బాబా సాహెబ్ అంబేద్కర్ అంటరానితనం , కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు. ఆయన స్వతంత్ర భారత దేశపు మొట్ట మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా , రాజ్యాంగ శిల్పిగా , ఆగస్టు 15 1947 సెప్టెంబర్ 1951 లో పదవిని చేపట్టారు. ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ముందు ఆయన తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ పుట్టినరోజు 1891 ఏప్రిల్ 14 , మరణం 1956 డిసెంబర్ 6న ఆయన అస్తమించాడు. ఆయన స్థాపించిన రాజకీయ పార్టీ షెడ్యూల్ కులాల సంఘం , ఇతర రాజకీయ పార్టీలు రిపబ్లికన్ పార్టీ ఇండిపెండెంట్ లేబర్ పార్టీ , ఆయన మొదటి జీవిత భాగస్వామి రామా బాయ్ 1906 లో జరిగింది. రమాబాయి మరణాంతరం, రెండవ జీవిత భాగస్వామిగా సవిత అంబేద్కర్ ను 1948 వివాహ చేసుకోవడం జరిగింది. ఆయన వృత్తి ఆర్థిక వేత్త , రాజకీయ నాయకుడు , సంఘసంస్కర్త ఆయన మరణ అనంతరం భారతరత్న పురస్కారం 1990 లో ఇవ్వడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి , లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి డాక్టరేట్ పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడు. న్యాయ , సామాజిక , ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేసిన ఘనుడు. ఆయన మొదట్లో న్యాయవాదిగా , అధ్యాపకుడిగా , ఆర్థికవేత్తగా పనిచేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం , పత్రికల ప్రచురణ , దళితుల సామాజిక రాజకీయ హక్కులు , భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపక కోసం కృషి చేశాడు. 1956లో అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మతమార్పిడి చేస్తున్నారు. జక్కుల చంద్రయ్య మాట్లాడుతూ 1990 లో భారత ప్రస్తుతం అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ఆయనకి మరణానంతరం ప్రకటించడం జరిగిందన్నారు. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడిగా ఆయన చేసిన విశేష కృషికి ఆయన జయంతి , వర్ధంతి లను మనందరం మర్చిపోకుండా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో యువజన నాయకులు బబ్బురి చిన్న సుమన్ (దుమ్ము) , గుండు రవి గౌడ్ , నోముల నర్సింహా యాదవ్ (సీఈఓ) , పబ్బాల చిన్న వంశరాజ్ మాటూరి శంకర్ , ఎంఆర్పీఎస్ నాయకులు కోట సుధాకర్ , చంద్రశేఖర్ (సిఎం) , లక్ష్మయ్య , గ్రామ వార్డు నెంబర్లు కోట స్వామి దాసు , పోచయ్య , కోఆప్షన్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- **నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 లక్షల చొప్పున ఇవ్వాలి**
- **రైతు బోడ దేవేందర్ నాయక్ ఆవేదన**

**మహబూబాబాద్, విశాలభారతి:** గత రెండు రోజులపాటు ఎడతెరిపి కురుస్తున్న మిచౌంగ్ తుఫాన్ కారణంగా మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని తాట్యా తండాలో మిరప తోట వరి తీవ్రంగా నష్టపోయాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు బోడ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పెళ్ళాం మెడలో పుస్తెలతాడమ్మి ఆరుకాలం కష్టపడి పంటలు చేతికి వచ్చే సమయంలో రైతులకు అకాల వర్షం తీరని నష్టం మిగిలించిందని రైతు బోడ దేవేందర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంటను ప్రభుత్వం సర్వే చేయించి రైతులకు నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని కోరారు. లేదంటే తీసిన అప్పు తీరని రైతులకు ముప్పుగా మారిందని రైతులకు ఆత్మహత్యలే శరణ్యమవుతాయని అన్నారు. నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరాలకు 10 లక్షలు వారి రైతులకు ఐదు లక్షలు చొప్పున చెల్లించాలని కోరారు. రెండు రోజులపాటు కురిసిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కోత కోసి కల్లాల్లో ఉంచి ఆరబెట్టిన ధాన్యం, కోతకు వచ్చిన వారి పంటకు తీవ్ర నష్టం వాటిలిందని అన్నారు. ప్రస్తుతం కోత దశలో ఉన్న మిర్చి పంటలు దెబ్బతిన్నాయి అని అన్నారు. తక్షణమే ప్రభుత్వం సర్వే చేయించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.



## పోలీసుల వాహనాల తనిఖీ

**వాజేడు, విశాల భారతి:** చతిస్గడ్ రాష్ట్ర సరిహద్దు అయిన కృష్ణాపురం 163 జాతీయ రహదారిపై పేరూరు ఎస్సై రమేష్ అటునుండి వచ్చే వాహనాలను తనిఖీ నిర్వహించారు అనుమానితుల వాహనాలను క్షుణంగా పరిశీలించారు హనుమతి లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.



## కాలే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామస్తులు

**షాబాద్, విశాల భారతి:** చేవెళ్ల ఎమ్మెల్యే, మూడుసార్లు గెలిచిన కాలే యాదయ్యను నరేడ్ల గూడ గ్రామస్తులు షాబాద్, సంకపల్లి గూడెం, నాగర్ కూడా, సర్దార్ నగర్, గ్రామాల వారీగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. బిఆర్ఎస్ పార్టీయూత్ అధ్యక్షుడు, షాబాద్ మాజీ జెడ్పిటిసి రాజేందర్ గౌడ్, వెంకటయ్య, ముక్క విశ్వం సంజీవ, రాములు,లక్ష్మణ్,సర్పంచ్ మల్లేష్, రామచంద్రయ్య, నర్సింలు, జీవన్, ఆంజనేయులు, రాజేందర్, నరేష్, ఎండి ఇమ్రాన్, ఎండి ముక్రమ్ సోయల్, మాజీ సర్పంచ్ షాబాద్ వెంకటయ్య యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## దేశానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వెలుగు, దిక్సూచి లాంటివారు.

**సూర్యాపేట ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రపంచ మేధావి డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి వెలుగు, దిక్సూచి లాంటి వారినిసూర్యాపేట ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి కొనియాడారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట మండలం సోలిపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ.. ఆయన ఆశయ సాధన కోసం అందరూ పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి జీడి బిక్షం, వైస్ ఎంపిపి రామసాని శ్రీనివాస్,నాయుడు,నాయకులు ఈదుల యాదగిరి, మాలి అనంతరెడ్డి, కందుల అశోక్ రెడ్డి, తడకమళ్ళ సుధాకర్,నర్రా పరమేష్,సంపతి సత్తయ్య,కందుల కుశలవ రెడ్డి,ఈదుల మధుసూదన్, సాయి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

**వాజేడు ,విశాల భారతి:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు . వాజేడు మండలం పేరూరు గ్రామంలో అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూల మాలలు వేస్తూ ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లగాసి రమేష్ రంజిత్ గుడివాడ గణేష్ సూరిబాబు సమ్మయ్య బాలమల్లు సంతోష్ చిన్ని రామకృష్ణ వెంకన్న ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**మందమర్రి టౌన్, విశాల భారతి:** దివ్యాంగులు చాలా శక్తివంతమైన వారని వారిలో ఏదో తెలియని శక్తి దాగి ఉందని దానిని వెలికి తీసి ప్రోత్సహించాలని ఇన్చార్జి జిఎం ఎ.రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ అన్నారు. బుధవారం మందమర్రి ఏరియాలోని స్థానిక సింగరేణి పాఠశాల మైదానం సమీపంలోని మనోవికాస్ పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా ఇన్చార్జి జిఎం ఎ.రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ హాజరై అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 3 న నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పుస్కరించుకుని దివ్యాంగుల పిల్లలతో మనోవికాస్ పాఠశాలలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో ఓపిక, శ్రమకు ఓర్చి ఇలాంటి పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పటం, కొన్ని పనులలో వారిని నేర్పరులనుగా చేయడం, ఇక్కడ వారికి శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, ఆయాలకు వారికి ఉన్న ఒపికకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివై పిఎం ఎండి ఆసిఫ్, మనోవికాస్ ప్రత్యేక పాఠశాల ఇంచార్జ్ టి సురేఖ, పేరెంట్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ టి.రాజలింగు, ఉపాధ్యాయులు మంజుల వాని, శ్రీనివాస్, నెల్సన్, నరేష్, మైదానం ఇంఛార్జి నస్పూరి తిరుపతి, పట్టణంలోని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ ఆశయ సాధనకై కంకణ బద్ధులు కావాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు**

**సూర్యాపేట, విశాలభారతి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువత కంకనబద్ధులు కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాలు,బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు రావడానికి ఎంతో కృషి చేశారని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే అనేక వర్గాలు దేశ వ్యాప్తంగా ఫలాలను పొందుతున్నారని కొనియాడారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన కానీ సామాజిక న్యాయం అమలు కావడంలేదని, కులవివక్షత సమస్య పట్టి పీడిస్తుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, విరబోయిన రవి, చిన్నపంగ నరసయ్య, పిండిగ గోపి తదితరులు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

- **ప్రపంచ ఆదర్శమూర్తి అంబేద్కర్**
- **ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**

**నడిగూడెం, విశాలభారతి:** ప్రపంచ ఆదర్శమూర్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని మండల పరిషత్ అధ్యక్షురాలుయాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, బహుజన సమాజ్ పార్టీ,ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో ఎంపీపీ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే ప్రజలు స్వేచ్ఛ సమానత్వ సౌభ్రాత్వలతో మన కలుగుతున్నారని, ఆయన ఆశయాలతో ప్రజలంత ముందుకు పోవాలని రాజ్యాంగ ప్రతిఫలాలను ప్రజలంతా చవిచూస్తున్నారని అన్నారు, మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ ఎం ఈ ఎఫ్ నాయకులు శ్రీధర్, శాంతయ్య, వెంకటేశ్వర్లు, సాయిబాబా, ఎమ్మార్పీఎస్ నాయకులు, దున్న అభిమన్యు, పందిటి నవీన్ కుమార్, గంటెపంగు నమ్రుత్ కాంగ్రెస్ నాయకులు పాతకోట్ల రాము,కత్తి విజయ్, దున్న శ్రీకాంత్ దున్న దినేష్ మేరీగ శ్రీరామ్, దున్న రాజా,పాతకోట్ల మహేష్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్,డివైఎఫ్ఐ నాయకులు కాసాని కిషోర్, బీఎస్పీ నాయకులు పాతకోట్ల శ్రీనివాస్ మాతంగి ఏసుబాబు, పందిటి క్రాంతి కుమార్,ఆయా గ్రామాలలో సర్పంచులు, ఎంపిటిసిలు ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నాయకులు తదితరులు నివాళులర్పించారు.




## కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**పాలకుర్తి, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యం, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ప్రజలు, మహిళల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ప్రపంచ మేధావులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అగ్రగామిగా వెలుగొందరన్నారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల ఆదినారాయణ,SC సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్,తీగారం సర్పంచ్ పోగు శ్రీనివాస్,మల్లంపల్లి పెద్ద తండా సర్పంచ్ వాలు నాయక్, గోపాలపురం సర్పంచ్ అనిల్, మండల ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్, మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్, నియోజవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి,పాలకుర్తి ఉప సర్పంచ్ తారల చంద్రబాబు,ST సెల్ మండల అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్ బీసీ సెల్ మండల అధ్యక్షులు భైకాని ఐలేష్ ఎక్స్ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, కాంగ్రెస్ మండల నాయకులు అంజి రావు శ్రీనివాస్ రావు, నీరటి చంద్రయ్య, భూక్య మల్లేష్, గడ్డం బాబు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవస్థానం చైర్మన్ పదవికి రామచంద్రయ్య శర్మ రాజీనామా



**పాలకుర్తి, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో అధికార మార్పిడి, మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో శ్రీ సోమేశ్వరలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు పాలకుర్తి శ్రీ సోమేశ్వర ఆలయంలో బుధవారం ప్రకటించారు. ఈ నేపథ్యంలో తన రాజీనామా పత్రాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకరించిన మాజీ సీఎం కేసీఆర్, మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, అధికారులకు, ఆలయ అర్చక, ఉద్యోగులకు, ధర్మకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ

**దేవరుప్పుల, విశాల భారతి;** దేవరుప్పుల మండల లయన్స్ క్లబ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని మాధాపురం గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు బేసిక్స్ నేర్పించడం ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల శాఖ సభ్యులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com




## తుఫాను ప్రభావం పై మండల స్థాయి అధికారులతో సమావేశం

**ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**

**నడిగూడెం, విశాలభారతి:** నైరుతి బంగాళా ఖాతంలో ఏర్పడిన మిచ్ంగ్ తుఫాన్ ప్రభావంతో రెండు రోజుల్లో పూసిన వర్షాలకు ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండల అధికారులతో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు బుధవారం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు, ఇంకా తుఫాన్ ప్రభావం ఉన్నందున ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ,వ్యవసాయ పనులు కొనసాగుతున్నందున రైతులు కల్లాలలో ఉన్న ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలని దాన్యానికి తడవకుండా రైతులు జాగ్రత్తపరచుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ సతీష్, ఎంపీడీవో ఎస్ డి ఇమామ్, ఎంపీఓ లింగారెడ్డి,ఏఎస్ఐ జగన్నాథం, ఏపీఓ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీచౌంగ్ తుఫాన్‌తో అతలాకుతలం

- అకాల వర్షా లతో అన్నదాతలకు అపార నష్టం
- తుఫాన్ దాటికి మిర్చి, వరి, పత్తి పంటలు నేలమట్టం
- రెక్కల కష్టంతో రైతు కంట కన్నీరు
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు



**మణుగూరు, విశాల భారతి :** ఆంధ్రప్రదేశ్ తీరం దాటిన మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా అతి భారీ వర్షం కురుస్తోంది. ఏకధాటిగా కురుస్తున్న వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి ముఖ్యంగా వరి, పత్తి, మిర్చి, పంటలకు భారీ నష్టం వాటిల్లింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మణుగూరు పరిసర ప్రాంతాలలో భారీ ఎత్తున వరద నీరు చేరింది. మణుగూరులో ఉన్న కోడిపుంజుల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మణుగూరు మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఏరియా సింగరేణి ఉపరితల గనుల్లోకి వరద నీరు చేరింది దీంతో సుమారు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. మట్టి వెలికితీత పనులు పూర్తిగా అధికారులు నిలిపివేశారు.ఓసి లో ఎక్కడికక్కడే భారీ యంత్రాలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తగా ఉండాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.జిల్లాలోని వరి, పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చిగురుటాకుల వణుకుతోంది. భారీ వర్షానికి చేతికొచ్చే పంట నీట మునగడంతో అన్నదాతలకు అపార నష్టం వాటిల్లింది. ఇప్పటికే పంట కోసిన రైతులు ధాన్యాన్ని కాపాడుకునేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. జిల్లాలోని దాదాపు అన్ని మండలాల్లో తుఫాను ప్రభావంతో చేతికి వచ్చే దశలో ఉన్న వరి పైరులు వర్షపు నీటిలో మునిగిపోయాయి. పూర్తయి కల్లాలు రహదారుల పక్కన ఆరబోసి ధాన్యం రాశుల వర్షపు నీటిలో తడిసి ముద్దయ్యాయి. మరోవైపు తార్పలిన్ లు, పట్టాలు కప్పుకొని దాన్యం కాపాడుకునేందుకు రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు.పినపాక నియోజకవర్గం దాదాపు అన్ని పంటలు వర్షాలతో దెబ్బతిన్నాయి ప్రధానంగా పత్తి మిర్చి పైర్లన్నీ వర్షం నీటితో నడిచి ముద్దయ్యాయి. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్ద అయ్యేసరికి ఆరుగాలం పండించిన పంట వర్షానికి తడవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. అశ్వాపురం మండలం గొందిగూడెం తుమ్మలచెరువు గ్రామాల వద్ద వాగులు పొంగిపొర్లుతున్నాయి దీంతో 16 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.అశ్వాపురం మండలం భీమవరంలో వర్షం, చలి కారణంగా ఉప్పలయ్య అనే వ్యక్తికి చెందిన 40 గొర్రెలు మృత్యువాత పడ్డాయి.రైతుల రెక్కల కష్టం పోయిందని, పంట పెట్టుబడి కూడా నీటిపాలు అయిందని బాధిత రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు తుఫాన్ తీవ్రత తగ్గే వరకు ఇండ్ల నుంచి బయటికి రావద్దని ప్రజలను కోరారు. మండల స్థాయి యంత్రాంగం భద్రత రక్షణ చర్యలు చేపట్టాలని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా బుధవారం సూచించారు. భారీ వర్ష సూచన దృష్ట్యా జిల్లా రెడ్ అలెర్ట్ లో ఉందని, జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు, అంగన్వాడీ లకు సెలవు ప్రకటించామని తెలిపారు.



## అంబేద్కర్ గొప్ప స్పూర్తి ప్రదాత

**తొర్రూరు విశాల భారతి:** భరతమాత ముద్దుబిడ్డ, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 67వ వర్ధంతి సందర్భంగా తొర్రూరు లో బీజేపీ ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య ఆద్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది.స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ భరత మాత గర్వించదగ్గ మహా నేత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో అవమానాలు ఎదుర్కొని, కష్టాలెదురైనా భరించి కష్ట పడి చదువుకొని ప్రపంచ మేధావుల సరసన నిలిచిన అంబేద్కర్ గారి జీవితం స్పూర్తిదాయకం అని తెలిపారు.ప్రపంచంలోని ఆయా దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి అత్యుత్తమ రాజ్యాంగం మనకు అందించిన అంబేద్కర్, బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ లు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేసి వారి పాలిట దైవం గా మారిపోయాడు అని తెలిపారు.నేడు అంబేద్కర్ గారి రాజ్యాంగం చలువ వల్లనే నరేంద్ర మోడీ లాంటి పేదవాడు ఈదేశానికి ప్రధాని కాగలిగాడని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ గారు అంబేద్కర్ గారి ఆశయ సాధనకు కృషి చేస్తున్నారు అని తెలిపారు.అంబేద్కర్ గారి విగ్రహం పార్లమెంటు లో ఏర్పాటు చేసి వారికి ఘన నివాళి అర్పించిన మోదీ, అంబేద్కర్ గారి జీవితం తో ముడిపడిన ఐదు ప్రాంతాలను పాంచారామాల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వాటిని స్మృతి వనాలుగా, ప్రసిద్ధి చెందిన తీర్థ స్థలాలుగా అభివృద్ధి చేశారు అని తెలిపారు.అంబేద్కర్ గారిని కేవలం కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితం చేయడం సరికాదని,ఆయన సబ్బండ వర్గాలకు మేలు చేసిన వ్యక్తి అని, భరతమాత గర్వించదగ్గ మహా నేత అని,ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ క్రృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి 15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా మహాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ అలిసేరి రవిబాబు, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, జిల్లా,మండల నాయకులు సిహెచ్.విజయ్ కుమార్,గడల శేఖర్, జలగం రవి,కాగు నవీన్, నడిగడ్డ ఉపేందర్,ఛలపతి రాజ్, నడిగడ్డ సందీప్,నూకల నవీన్, జగదీష్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు



**నూతనకల్, విశాల భారతి:** మండలకేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నూతనకల్ సర్పంచ్ కరుణశ్రీ గిరిధర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యులు. భారతదేశ పునర్నిర్మాణ దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించి, రాజ్యాంగ లో ప్రపంచ మానవతా సూత్రాలన్నీ ఇమిడెల చేసినా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పులవేసి నివాళులు అర్పించడం జరిగిందే అని తెలియజేశారు. శిల్పకుంట్ల గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామ యువకులు పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## నల్ల పోచమ్మను దర్శించుకున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలంలోని బోరంచ నల్ల పోచమ్మ తల్లిని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ చంద్ర శేఖర్ రెడ్డి దర్శించుకున్నారు.



## నారాయణఖేడ్ ప్రజలకు రక్షణ కవచంగా ఉంటాను

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా ఎన్నికైన పి సంజీవరెడ్డికి బిజెపి అభ్యర్థి జనవాడే సంగప్ప శుభాకాంక్షలు చెప్పారు. తాము ప్రజా తీర్పును శిరసావహిస్తామని అన్నారు. ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుంటామని సంగప్ప పేర్కొన్నారు. ఓటమితో తాము కుంగిపోలేదని, నియోజకవర్గంలో నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని అన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రజా వ్యతిరేక విధానాల పైన, ప్రజా సమస్యల పైన పోరాటం చేయడంలో ముందుంటామని ఆయన వివరించారు. ఒక ప్రతిపక్ష నాయకుడిగా నారాయణఖేడ్ ప్రజలకు, బిజెపి కార్యకర్తలకు రక్షణ కవచంగా ఉంటానని ఆయన చెప్పారు. సంగప్ప వెంట బిజెపి నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, నిజాంపేట మండల అధ్యక్షుడు కాశీనాథ్, సిర్గాపూర్ మండల ఇంచార్జ్ గోపాల్ రెడ్డి, కంగ్టీ మండల ఇంచార్జ్ మహాదేవ్, రాజు, ఈశ్వరప్ప తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా సిద్దెల

**మణుగూరు, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు సిద్దెల తిరుమలరావు ను మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడపర్తి రవి మంగళవారం హైదరాబాదులో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిద్దెల తిరుమలరావు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా జిల్లాలో మాదిగ జేఏసీ సంఘంలో వివిధ హోదాల్లో పనిచేసిన నాకు రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు డాక్టర్ పిడపర్తి రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాదిగ జేఏసీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అలాగే నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు లకు ధన్యవాదాలు తెలియజేశారు. మాదిగలకు 12% రిజర్వేషన్ డిమాండ్ చేస్తూ ఈ నెల 18, 19 తేదీలలో మాదిగ జేఏసీ చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు కృషి చేస్తానని అన్నారు.



## "దానధర్మా ట్రస్ట్" ఆధ్వర్యంలో సామూహికంగా 35 జంటలకు పెళ్లిళ్లు

- పేదవారికి "దానధర్మ ట్రస్ట్" ఎప్పుడు అండగా ఉంటుంది
- "దానధర్మ ట్రస్ట్" చైర్మన్ గంటా రాధా

**మణుగూరు,విశాల భారతి :** "దానధర్మా ట్రస్ట్'' ఆధ్వర్యంలో సామూహిక వివాహలను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ గంట రాధా తెలిపారు. బుధవారం నాడు మణుగూరు మున్సిపల్ పరిధిలోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 35 జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్ జిల్లాలకు సంబంధించిన ఎస్టి, ఎస్సి, బిసి పేద కుటుంబాలకు సంబంధించిన నూతన జంటలకు ఉచిత వివాహాలను నిర్వహించమన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు పెద్దలకు 3 వేల మందికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకరాలు గంట రాధా తెలిపారు. వివాహాలను అయ్యగారు శ్యామ్ సుందర్ నిర్వహించారు. వధూవరులకు పట్టు వస్త్రాలు, పెళ్లి పీటలు తాళి మట్టేలు, భాషకాలు, పూలదండలు, జీలకర్ర బెల్లం, ఏర్పాటు చేసి ఎంతో శాస్త్రక్తంగా వివాహాలను నిర్వహించమన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకురాలు గంట రాధ మాట్లాడుతూ పేద కుటుంబాలలో పెళ్లిళ్లు చేసుకోలేని , స్తోమత లేని వారు ఆర్థికంగా ఇబ్బందులు పడే వారికి ఉచిత వివాహాలు ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు వివాహాలకు సహకరించిన దాతలకు పెద్దలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## సూర్యాపేట జిల్లాలో దివ్యాంగులు ఓటింగ్ 95.83% నమోదు

- వసతుల కల్పన తో పెరిగిన ఓటింగ్
- దివ్యాంగుల ఎపిక్ కార్డ్ వివరముల పుస్తకముల ఆవిష్కరణ
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట జిల్లాలో శాసన సభ ఎన్నికలు 2023 లో దివ్యాంగులు పోలింగ్ 95.83% నమోదు అయినదని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో దివ్యాంగుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు వసతులు కల్పించడం జరిగిందని, దీనివలన జిల్లాలోని దివ్యాంగుల అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.జిల్లాలోని నియోజకవర్గాల వారీగా సూర్యాపేట లో 89%,హుజుర్నగర్ లో 96%, కోదాడ లో 96%, తుంగతుర్తి లో 100% దివ్యాంగుల ఓటింగ్ శాతం నమోదు అయినదన్నారు. నియోజకవర్గాల వారీగా దివ్యాంగులకు, అంధులకు అలాగే బధిర ఓటర్లకు ఓటింగ్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.అంధులకు ఓటింగ్ పై అవగాహన కల్పించుటకు ఓటింగ్ సూచనలు బ్రెయిల్ లిపిలో ఇవ్వడం జరిగిందని, అలాగే పోలింగ్ నాడు అందుల ఓటర్లకు బాలెట్ పేపర్ ను బ్రెయిల్ లిపిలో ముద్రించడం, అలాగే ప్రత్యేక స్టిక్కర్స్ ఇవ్వటం జరిగిందని పేర్కొన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల కొరకు వాలంటీర్ ని నియమించటం జరిగిందని, సూర్యాపేట జిల్లాలో ఉన్న 728 పోలింగ్ కేంద్ర స్థానాలలో రవాణా సౌకర్యం, వీలుచైర్ సదుపాయం కల్పించటం జరిగిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గం లో ఒక పోలింగ్ కేంద్రం ను దివ్యాంగుల ఆదర్శ పోలింగ్ కేంద్రం గా తీర్చిదిద్దడం జరిగిందని, నియోజకవర్గల వారీగా దివ్యాంగుల ఓటర్ల పేర్లు, ఎపిక్ నెంబర్లు, ఫోన్ నెంబర్లు అలాగే ఫొటోస్ బుక్‌లెట్ రూపంలో తయారు చేయటం జరిగిందన్నారు .ఈ ఫలితాలు సాధించుటకు కింది స్థాయి నుండి పై స్థాయి వరకు అంగన్వాడీ ఆయాలు, అంగన్వాడీ టీచర్లు, సూపర్ వైజర్లు, సిడిపివో లు మరియు జిల్లా సంక్షేమ అధికారి గారు అహర్నిశలు కష్టపడ్డారని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గారు అభినందనలు తెలిపారు. .అనంతరం దివ్యాంగుల ఓటర్ల వివరాలు తెలిపే బుక్ లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బి డబ్ల్యు జ్యోతి పద్మ, డిఇఓ అశోక్ ,డిఎం హెచ్ వో కోటాచలం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టర్ బిఆర్అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**దేవరుప్పుల, విశాల భారతి:** మండల కేంద్రంలోని జనగామ సూర్యాపేట రహదారి చౌరస్తాలో దేవరుప్పుల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య అధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే బీసీ, ఎస్టి,ఎస్టీ మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని.అంబేద్కర్ ఆశయాల స్పూర్తితో ఆయన అడుగుజాడల్లోనే మేము ముందుకు వెళతామని.అంతే కాకుండా నూతనంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రేపు సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నందుకు,పాలకుర్తి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుపొందిన యశస్విని రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టిసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసంపెల్లి మహేందర్,పులిగిల్ల వెంకన్న,రవి,ఈదునూరి వెంకట్ రెడ్డి,చలమారెడ్డి,అబ్బయ్య,తోటకూరి రమేష్, అయోధ్య, శ్రీను,యువ నాయకులు ఉప్పుల అనిల్, ఉమేష్, నిఖిల్,ఉపేందర్,శ్రీకాంత్,సందీప్,సాయి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## పూజారి దర్శనం చేసుకున్న చంద్రశేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మండలం చప్టా గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్ర కేదార్నాథ్ ఆలయాన్ని డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రధాన పూజారి శివలింగ స్వామి దర్శనం చేసుకొని ఆశీస్సులు పొందారు.

## సైబర్ నేరాలపై అవగాహన



**మందమర్రి టౌన్, విశాల భారతి:** కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి బుధవారం సైబర్ జాగృతి దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పట్టణ సీఐ సైబర్ నేరాలపై ఇంటర్నెట్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. బుధవారం మందమర్రి పట్టణంలోని సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థినులకు సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 'సైబర్ జాగృతి దివస్' కార్యక్రమాన్ని నిర్వహించి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి 300 మంది డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్థులు, కళాశాల లెక్చరర్లు హాజరయ్యారు.

## బలహీన వర్గాల అభ్యున్నతి కోసం

# కృషి చేసిన వ్యక్తి బిఆర్.అంబేద్కర్

కొండం ఆంజనేయులు

**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంత కాలం పదిలంగా ఉంటుందని అన్నారు. అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉన్నాయని దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయని



కొనియాడారు. కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవి. భారత రాజ్యాంగ రూపకల్పనలో ముఖ్య పాత్ర పోషించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆయన చేసిన కృషి ద్వారా అయన మనకు కల్పించిన ఓటు హక్కు ద్వారా సామాన్యుడికి కూడా రాజ్యాధికారం లభించింది అన్నారు. ఉదాహరణకు గత ఎన్నికల్లో విజయం సాదించిన కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పని చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి అరహత సాధించాడు అంటే అది అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కు ద్వారా సాధ్యమైందని అందుకే ప్రతి ఒక్కరూ అయనను గుర్తు చేసుకోవలసిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పాతూరి ప్రభాకర్ రెడ్డి, బిజెపి పట్టాణ కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, మేడ్చల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు చేరుకోమ్ము శ్రీనివాస్ గౌడ్, మైసరి రాజు, సీనియర్ నాయకులు పాతురి సుధాకర్ రెడ్డి,సత్యనారాయణ, ఏస్టీ మోర్చా అధ్యక్షుడు రథన్ రాథోడ్, బీజేవైమ్ నాయకులు వంశీ, భరత్, ఐటి సేల్ నాగరాజు, నాయకులు పద్మక్షి, గోలికర్ మహేష్ , మండల నాయకులు క్రిష్ణ ప్రీయరెడ్డి, మల్లారెడ్డి, హరిబాబు రెడ్డి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు

## కార్పొరేటర్ హమీద్ పటేల్ దంపతులు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ ఎన్నికల్లో హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా మూడవ సారి ఘన విజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, వారి సతీమణి శ్యామల దేవికి సతీ సమేతంగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ దంపతులు విచ్చేసి బుధవారం ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు ,కేసీఆర్ కి కానుకగా ఇచ్చామన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించి,భారీ మెజారిటీని చేకూర్చారన్నారు. అఖండ విజయాన్ని చేకూర్చిన ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలో చేపట్టాల్సిన పనులను కొనసాగిస్తామని నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అరెకపూడి పృథ్వీ గాంధీ,కార్పొరేటర్ సతీమణి షేక్ ఫాతిమా,యువ నాయకులు ఆదిల్ పటేల్, సీనియర్ నాయకులు తుడి ప్రవీణ్ దీపక్ తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డికి కొత్త కిషోర్ గౌడ్ శుభాకాంక్షలు

**రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది.**

**మేడిపల్లి,విశాలభారతి :**మేడిపల్లి,తెలంగాణ ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయబోతున్న తరుణంలో మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప,ఉపేందర్ ఇతర నాయకులు రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త కిషోర్ గౌడ్ స్పందిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరును ఖరారు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని,ప్రజల ఆకాంక్షలను,నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు ఉచిత గ్యారెంటీలను పారదర్శకంగా పటిష్టంగా అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శవంతమైన అభివృద్ధిని సాధిస్తుందని ఆకాంక్షిస్తూ ఈరోజు (గురువారం) ఎల్బీ స్టేడియంలో జరగబోయే రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలని స్థానిక నాయకులకు కార్యకర్తలకు కిషోర్ గౌడ్ పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేయాలి

- **ఘనంగా అంబేద్కర్ 67 వ వర్ధంతి వేడుకలు**
- **మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య**
- **మున్సిపల్ కమిషనర్ సరస్వతి**

**తొర్రూరు విశాల భారతి:**రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతిఒక్కరు ముందు ఉండాలి అని చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య కమిషనర్ సరస్వతి కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతి ఉత్సవాలను పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ (14 ఏప్రిల్ 1891 జన్మించి, ఒక భారతీయ న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయవేత్త మరియు సామాజిక సంస్కర్త. అతను దళిత బౌద్ధ ఉద్యమాన్ని ప్రేరేపించాడని మరియు అంటరానివారి (దళితుల పట్ల సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ప్రచారం చేశాడని అన్నారు.



మహిళలు మరియు కార్మిక హక్కులకు కూడా మద్దతు ఇచ్చాడని ' స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయ మంత్రి, భారత రాజ్యాంగం యొక్క ప్రధాన వాస్తుశిల్పి మరియు భారత రిపబ్లిక్ వ్యవస్థాపకుడిగా బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసిద్ధి చెందాడని అన్నారు .సమాజంలోని ఉన్నత వర్గ ప్రజలు పేదలు మరియు అణగారినవారిపై తీవ్రమైన దారుణాలకు, దోపిడీకి పాల్పడుతున్న సమయం లో అతను భారత రాజ్యాంగాన్ని సృష్టించాడని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ రంజిత్. మేనేజర్ కట్టాస్వామి. వార్డ్ ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కు ఘన నివాళి..

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ జూకల్ శివారులోని బీసీ వెల్ఫేర్ స్కూల్ అండ్ కాలేజీలో బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మణ్ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న అంటరానితనాన్ని, అందరూ సమానం కాదు అన్న పరిస్థితులను మార్చి సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. చదువు ద్వారా మాత్రమే ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయిని చేరుకోగలరని వివిధ వర్గాల ప్రజలు అన్ని రకాల పుష్పాలతో చేసిన దండ సమాజమని అందులో కనిపించకుండా ఉన్న దారం కులం అని అన్నారు. కార్యక్రమంలో ఏటీపీ శివశంకర్, డిప్యూటీ వార్డెన్ హరీశ్వర్ రెడ్డి, టీచర్లు స్టూడెంట్స్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను

## కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు వి. జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు.బుధవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని చందనగర్ డివిజన్ పరిధిలోని జి.హెచ్.ఎం.సి కార్యాలయం, హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్,మియపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఏ నగర్,మక్త,నడిగడ్డ తండా,సుభాష్ నగర్, హైదరనగర్ డివిజన్ పరిధిలోని హైదరనగర్ గ్రామం,అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్,వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్,ఆర్.పి కాలనీ,ప్రగతి నగర్, మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్,కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,డివిజన్ అధ్యక్షులు,మహిళ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థుల సంబరాలు**

సికింద్రాబాద్, విశాలభారతి: కాంగ్రెస్ ప్రజాపాలనను స్వాగతిస్తూ ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ ఉద్యమ నాయకుడు, టీపిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యుడు కోట శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో గురువారం రాత్రి ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట కేక్ కట్ చేసి,బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ యూనివర్సిటీ సమస్యలు పరిష్కరిస్తామని, విద్యార్థుల,ఉద్యోగుల నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరుస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో డా.మాండ్ల రవి,పి. సతీష్,శ్రీకాంత్, నరసింహ,పవన్, సమీర్,వెంకట్ నాయక్, మహేష్, బండి మహేష్, శివ, రషీద్,రఫీ,శ్రీకాంత్,చంద్ర శేఖర్, భారీగా విద్యార్థులు తరలివచ్చారు.




## కాంగ్రెస్ పార్టీ యూత్ వారియర్స్ ఆధ్వర్యంలో చేయూత

**మందమర్రి టౌన్, విశాల భారతి:**అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ వారియర్స్ రాయబారపు కిరణ్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని 14వ వార్డులో నివసిస్తున్న నిరుపేదలైన ప్రేమమ్మ, శ్యామ్ దాస్ కుటుంబానికి నిత్యవసర సరుకుల అందజేసి ఆదర్శంగా నిలిచారు. బుధవారం మందమర్రి అంబేద్కర్ చౌక్ సెంటర్లో డా.బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతిని పురస్కరించుకుని చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్, మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు ఆదేశాల మేరకు మందమర్రి కాంగ్రెస్ పార్టీ యూత్ వారియర్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, క్యాండిల్లతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాయబారపు కిరణ్, నెరువట్ల శ్రీను, సుజిత్, అన్వేష్, విజయ్, అంజి, యశ్వంత్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## మహనీయులను స్మరించుకుందాం

**తుర్కయంజాల్,విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ అంబేద్కర్ చౌరస్తాలో జై భీమ్ యువజన సంఘం నాయకులు నల్లవెల్లి వెంకటేష్,ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ 67వ. వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 22వ కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ స్వతంత్రం సంపాదించుకున్న తర్వాత అంబేద్కర్ ప్రపంచంలోని అనేక దేశాలు తిరిగి భారత రాజ్యాంగాన్ని రచించాడని గుర్తు చేశారు. వారి అడుగుజాడల్లో మన వంతు ప్రజా సేవకు అంకితం కావాలని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించే కష్టపడి పెద్ద పెద్ద చదువులు చదివిన తీరు యువతకు ఆదర్శమని తెలిపారు. తనను పాఠశాల లోపలికి కూడా రానివ్వకుండా ఉపాధ్యాయులు పాటలు బోధించిన శ్రద్ధగా విని ప్రపంచం గర్వించే మహనీయుడుగా గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాణంలో తనను పడా శ్రమ అనితర సాధ్యమన్నారు. దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఆయన రాజ్యాంగ సృష్టికర్త అని అన్నారు. అదేవిధంగా ఇంద్రమ్మ కాలనీ వాకిటి జ్యోతి భర్త వెంకటేష్ అతని కుమారునికి ఆపరేషన్ నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్ర మంలో ఇంద్రమ్మ కాలనీ అధ్యక్షుడు కొంపల్లి హనుమంత్ గౌడ్, దూదిమెట్ల వెంకటేష్ యాదవ్,వేముల శంకర్, బాయ్ ముత్క శ్రీనివాస్, శేఖర్ యాదవ్, కుల విపక్ష పోరాట సమితి నాయకులు భాస్కర్,ఎండి షఫీ, కేశవులు, హనుమంత్ రెడ్డి, ఉపేందర్, పగడాల వెంకటేష్, ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలని కొనసాగిద్దాం

**- మున్సిపల్ చైర్మన్**

**చిట్యాల,విశాలభారతి:**అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఆర్థిక అసమానతలను తొలగించేందుకు ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలో హక్కులు కల్పించారని స్వేచ్ఛ, సమానత్వం కోసం తుదిశ్వాస వరకు ఆయన పనిచేశారని అన్నారు. అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పిటిసి చేపూరి యాదయ్య, ఎద్దులపూరి కృష్ణ,కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, జిట్టా చంద్రకాంత్, ఏర్పుల పరమేష్, ఎస్కే ఇబ్రహీం, సాగర్ల గోవర్ధన్, ఎల్ల మల్లేష్, చెరుకుపల్లి శ్రీశైలం,బొబ్బలి రామ్ రెడ్డి, ,జంపాల వెంకన్న , పోకల యేసు,పాల శివ, చేపూరి సుదర్శన్ , రేముడల మధు,జిట్ట చిన్నస్వామి, కొసనం అశోక్, దేశపాక రాజేష్, గంగాపురం గణేష్, నూనె శ్రీకాంత్,పోషబోయిన నరసింహ, తాండూరు చంద్ర , దామనూరి సైదులు, చొల్లేటి శ్రీకాంత్, నూనె శ్రీను, రేముడల యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

**మందమర్రి టౌన్, విశాల భారతి:**ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని మందమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం.కృష్ణయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అస్పృశ్యత అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేశారని, అన్ని కులాల వారికి సమాన అవకాశాలు రక్షణ కల్పించాలని పోరాటం చేసిన మహనీయుడని, అణచివేతకు గురై వెనుకబడిన వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేశారని తెలిపారు. విద్యార్థులందరూ చక్కగా విద్యనభ్యసించి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్.పిఓ రామయ్య, చంద్రకళ, రాజమల్లు, జగన్ మోహన్, మహేష్, ప్రభాకర్, భానేష్, కోటేశ్వర్, వజీర్ ఆలి, సతీష్ , శ్రీకాంత్, నరసింహస్వామి, అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసిఆర్ ను కలిసిన

## మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్

**మేడ్చల్, విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని బుధవారం మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎర్రవల్లి లోని కేసిఆర్ ఫామ్ హౌస్ లో భాస్కర్ యాదవ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. మేడ్చల్ జిల్లాలో అన్ని ఎమ్మెల్యే స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేసిన విషయాన్ని కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లారు.





# కూనంనేని సాంబశివరావుకి సన్మానం

- **అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు పేదల పక్షాన గొంతుక వినిపించాలి.**
- **సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్**

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో కొత్త గూడెం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కూనంనేని సాంబశివరావును కలిసి సన్మానం చేశారు. కామ్రేడ్ కూనంనేని అసెంబ్లీలో పేదల పక్షాన నిలబడి తన గొంతు వినిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి జె లక్ష్మి. సీనియర్ నాయకులు వి బి బాలరాజ్, ప్రమీల, సి.హెచ్ మాధవి, ఇస్తారి, భూతం ఐలయ్య, గొల్లల నాగరాజు, దండు మదర్, మాచర్ల కనకయ్య, పి అండాలు, బొందయ్య, పాల్గొన్నారు.

# బంగారు ఆభరణాలు దొంగిలిస్తున్న మహిళ అరెస్టు.

- **2.08లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం**
- **ఇన్స్పెక్టర్ పి.ఆంజనేయులు**



**సికింద్రాబాద్, విశాలభారతి:** ఆర్థిక సమస్యలను అధిగమించేందుకు బంగారు షాపుల్లో దొంగతనాలకు పాల్పడి నగలు దొంగిలిస్తున్న ఓ మహిళను ఓయూ పోలీసులు అరెస్టు చేశారు. ఆమె వద్ద నుంచి సుమారు రూ.2.8లక్షల విలువైన 39.962 గ్రాములబంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. ఓయూ పిఎస్ ఇన్ స్పెక్టర్ పారుపల్లి. ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం. ఏపీ చిత్తూరు జిల్లా తిరుపతి భవానీ నగర్లోనివాసముండే వేమూరి భార్గవీ రెడ్డి(26) స్థానికంగా టూర్స్ అండ్ ట్రావెల్స్ బిజినెస్ నిర్వహిస్తున్నారు. దీనితో పాటు ఆన్లైన్ బిజినెస్ కూడా నిర్వహిస్తుంది ఈ బిజినెస్ సరిగా లాభాలు లేక పోవడంతో తీవ్రంగా నష్టపోయారు.దీంతో తీసుకున్న అప్పులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ ఆర్థిక ఇబ్బందులను నుంచి బయట పడేందుకు ఆమె సులువుగా డబ్బులు సంపాదించాలని బంగారు షాపుల్లో దొంగతనాలు చేయాలని ప్లాన్ వేసుకుందని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 24న తిరుపతి నుంచి నగరానికివచ్చిన భార్గవీ రెడ్డి నేరుగా హబ్సిగూడలోని మలబార్ గోల్డ్ షాపుకు వచ్చింది. షాపులోకి వెళ్లి సేల్స్ మెన్ నగలు చూపించమని కోరి చూపించిన నగల్లోని ఓ 39.962గ్రాములబంగారు గొలుసును తీసుకుని మెడలో వేసుకుంది మరో డిజైన్ చూపాలని కోరగా సేల్స్మెన్ వెనక్కు తిరిగి బంగారు గొలుసులు ఉన్న మరో ట్రేను టేబుల్పై పెట్టే లోపే అప్పటికే తనతో తెచ్చుకున్న నకిలీ గొలుసుకుని మెడలోనుంచి తీసి అసలు గొలుసుకుని కనిపించకుండా చేసి నకిలీ గొలుసును ట్రేలో వేసింది. డిజైన్ నచ్చలేదంటూ షాపు నుంచి బయటకు వచ్చిన భార్గవీరెడ్డి హబ్సిగూడలో ఆర్టీసీ బస్సెక్కి పంజాగుట్టలో దిగింది. అక్కడ నుంచి పంజాగుట్టలోని అట్టికా గోల్డ్ కంపనీ షాపుకు వెళ్లి అక్కడ తాను దొంగిలించిన బంగారు గొలుసును విక్రయించింది. ఈ గొలుసుకు అట్టికా గోల్డ్ షాపు సేల్స్ మేనేజర్ ఆమెకు తిరుపతిలోని హెచ్డీఎఫ్సీ బ్యాంకు బ్రాంచ్ ఖతాలోకి రూ.2,08 500లు ట్రాన్స్ఫర్ చేశాడు. ఈ డబ్బులను తన అకౌంట్లోకి మారగానే మొత్తం డబ్బులను తిరుపతిలో ఉండే తన స్నేహితురాలి ఖాతాలోకి ఆమెకు సమాచారం ఇవ్వకుండానే భార్గవీ రెడ్డి ట్రాన్స్ చేసింది. ఇదిలా ఉండగా, నకిలీ నగలు గుర్తించిన మలబార్ గోల్డ్ షాపు నిర్వాహకులు ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాల్లో ఫుటేజీని పరిశీలించి ఆమె ఎక్కడ నుంచి ఎక్కడకు వెళ్లారు, నగలు ఎక్కడ విక్రయించారనే సమాచారాన్ని గుర్తించారు. అట్టికా గోల్డ్ కంపనీ నగదును బదిలీ చేసిన ఖాతా వివరాల ఆధారంగా ఆమె ఆచూకి గుర్తించి పంజాగుట్టలోనే ఉన్న ఆమె పోలీసులు అరెస్టు చేశారు. ఆమె విక్రయించిన 39.962 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్న పోలీసులు పరారీలో ఉన్న అట్టిక గోల్డ్ కంపనీ మేనేజర్, సేల్స్మెన్ కోసంగాలిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ పి. ఆంజనేయులు తెలిపారు. ఎస్ ఐ సి యచ్.రవి, హెడ్ కానిస్టేబుల్స్ ప్రమీల, గిరిబాబు, భావని వీరి కృషి ని ఇన్స్పెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

- **రసూల్ పురా చౌరస్తాలో నివాళులర్పించిన ఎమ్మెల్యే లాస్య నందిత**

**విశాలభారతి, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రెండో వార్డు రసూల్ పురాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే లాస్య నందిత పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే లాస్యనందిత పుష్పాంజలి సమర్పించి, ఘననివాళి అర్పించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే అన్నివర్గాలకు న్యాయం జరుగుతోందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి బలహీన వర్గాలు పేదలకు అయన చేసిన సేవలను కొనియాడారు, జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలతో ప్రాంగణం హోరెత్తింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్ తో పాటు ప్రకాశ్, మహేందర్, నాగరాజు, కాంతయ్య, పొన్నాల బాబు, దేవులపల్లి శ్రీనివాస్, కుమార్ ముదిరాజ్, నరేశ్, ధన్ రాజ్, దేవరాజ్, ప్రవీణ్, హోటల్ వాహబ్, గ్యారేజ్ వాహబ్, యాకుబ్, అజ్జూ, గణేశ్, రాణి గౌడ్, జంగిల్ రాజ్, దయ్యాల యాదగిరి, కిట్టు, కుమార్ గౌడ్, భిక్షపతి, ఆంజనేయులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వ ప్రమాణం స్వీకారాణికి కదలిరండి.

- **టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.**



ఎల్బీ స్టేడియం వేదికగా చేయనున్న ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలి.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సైనికుల్లారా పదెండ్ల నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి దొపిడి పాలనను అంతమొందించి సానియా గాందికి ఇచ్చిన మాటను నిలపెట్టుకోవాడానికి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ నాయకత్వంలో కలిసి కట్టుగా పనిచేసి ఆమరుల స్వప్నాన్ని నిజం చేసే బానిస సంకెళ్ల నుండి తెలంగాణను విముక్తి చేసి తెలంగాణ రాష్ట్రంలో పోరాట యోధుడు రేవంత్ రెడ్డి నూతన ముఖ్యమంత్రిగా ప్రజా పాలనను అందించేందుకు



# అంటరానితనంపై అలుపెరుగని సమరం అంబేద్కర్

- **నర్సింగ్ రావు**
- **అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్ చిత్తిమిల్ల గణేష్ నేత**

**మేడ్చల్, విశాలభారతి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మేడ్చల్ మండల పరిధిలోని మునీరాబాద్ గ్రామంలో గ్రామ ఉప సర్పంచ్ నర్సింగరావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చిట్టి మిల్ల గణేష్ నేత మాజీ సర్పంచ్ చిట్టి మిల్ల రాగజ్యోతి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉన్నాయని దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు.



# అంబేద్కర్ ఆశయాలని కొనసాగిద్దాం

**మున్సిపల్ చైర్మన్**

**చిట్యాల,విశాలభారతి:** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఆర్థిక అసమానతలను తొలగించేందుకు ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలో హక్కులు కల్పించారని స్వేచ్ఛ, సమానత్వం కోసం తుదిశ్వాస వరకు ఆయన పనిచేశారని అన్నారు. అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పిటిసి చేపూరి యాదయ్య, ఎద్దులపూరి కృష్ణ,కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, జిట్టా చంద్రకాంత్, ఏర్పుల పరమేష్, ఎస్కే ఇబ్రహీం, సాగర్ల గోవర్ధన్, ఎల్ల మల్లేష్, చెరుకుపల్లి శ్రీశైలం,బొబ్బలి రామ్ రెడ్డి, ,జంపాల వెంకన్న , పోకల యేసు,పాల శివ, చేపూరి సుదర్శన్ , రేముడల మధు,జిట్ట చిన్నస్వామి, కొసనం అశోక్, దేశపాక రాజేష్, గంగాపురం గణేష్, నూనె శ్రీకాంత్,పోషబోయిన నరసింహ, తాండూరు చంద్ర , దామనూరి సైదులు, చొల్లేటి శ్రీకాంత్, నూనె శ్రీను, రేముడల యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

**డాక్టర్ కోటా నీలిమ**

**విశాలభారతి,సనత్ నగర్:** డా. బీ.అర్.అంబేద్కర్ ఆశయాలైన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఉన్నన్ని రోజుల నిరంతరం పనిచేస్తుందని డాక్టర్ కోటా నిలిమ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సనత్ నగర్ నియోజకవర్గంలోని బాన్సిలాల్ పెట్ డివిజన్లోని జబ్బార్ కాంప్లెక్స్, సీసీ నగర్, ఐ డి హెచ్ కాలనీ, పద్మారావు నగర్, బేగంపేట్ డివిజన్లోని పాటిగడ్డ వద్ద అంబేద్కర్ విగ్రహాలకు డాక్టర్ కోట నీలిమ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ గారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశంలో ప్రతి పౌరుడికి ప్రజాస్వామ్యం ఫలాలు దక్కుతాయని వివరించారు.సీసీ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి మెట్ల నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల చేరేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలనీ, ప్రజలకు అందుబాటులో ఉండి వారి వినతులు స్వీకరించి, పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిరంజీవి, సనత్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ జీ ఎల్ రమేష్, మల్లం రమేష్, దేవానంద్, కల్పన,ఉష తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సీఎం అని నెల క్రితమే చెప్పా అదే నిజమైంది

- **సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్**



**విశాల భారతి,హైదరాబాద్:** రేవంత్‌రెడ్డి సీఎం అవుతారని తాను నెలరోజుల క్రితమే చెప్పానని.. అదే నిజమైందని సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ అన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అవుతారని ముందే ఎలా అంచనా వేశారని ప్రశ్నించగా ఆయన తనదైన శైలిలో స్పందించారు. ఎల్బీ స్టేడియంలో ఈనాడుఈటీవీ ప్రతినిధితో బండ్ల గణేశ్ మాట్లాడారు. 'పోరాడేవారికే కత్తి ఇస్తారు.. కత్తి ఇచ్చేవారికే కిరీటం కూడా ఇస్తారు. దీనిలో పెద్ద లాజిక్కేం లేదు. రేవంత్ రెడ్డి పడిన కష్టం.. మాటతీరు.. జనంలోకి చొచ్చుకెళ్లిన విధానం చూసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అనుకున్నాం.. వచ్చింది. కాంగ్రెస్ పాలన బ్రహ్మాండంగా ఉంటుంది. ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం. రేవంత్ నాయకత్వంలో పార్టీ బ్రహ్మాండంగా పనిచేస్తుంది' అని బండ్ల గణేశ్ అన్నారు. ఇకపై కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే అవకాశముందా? అని ప్రశ్నించగా.. తానెప్పుడూ కాంగ్రెస్ పార్టీ సభ్యుడినేనని బండ్ల గణేశ్ చెప్పారు. ఇప్పటి వరకు ప్రతిపక్షంలో ఉన్నందున ఎంతవరకు ఉండాలో అంతవరకే ఉన్నట్లు తెలిపారు. '2004 నుంచి కాంగ్రెస్‌లోనే ఉన్నాను. నేను కాంగ్రెస్ వాదిని.. అది ప్రపంచానికి తెలిసిన నిజం. మా పార్టీ అధికారంలోకి రావడం సంతోషంగా ఉంది' అని ఆయన చెప్పారు.

# కేసీఆర్ అణిచివేత వల్లే ప్రజలు ఏకమయ్యారు

- **కొత్త ప్రభుత్వంలో ప్రజాస్వామిక పాలన ఉంటుంది**
- **ప్రొ. కోదండరాం**



**విశాల భారతి, హైదరాబాద్:** ఉద్యోగ సంఘ నేతలతోనే ఉద్యోగుల హక్కులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం హరించిందని ప్రొ. కోదండరాం ఆవేదన చెందారు. కొత్త ప్రభుత్వంలో ప్రజాస్వామిక పాలన ఉంటుందని అన్నారు. తాను ప్రభుత్వం, ఉద్యోగులకు వారధిగా ఉంటానని ఈ సందర్భంగా చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్లోని సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించిన అనంతరం కోదండరాం మాట్లాడారు.గత ప్రభుత్వం మీద ఆగ్రహం ఎంత ఉందో అన్నది స్పష్టంగా అర్థమవుతోందని ప్రొ. కోదండరాం అన్నారు. ఇంతటి కోపం కలుగుతుందంటే అర్థమేంటి ఈ తొమ్మిదన్నరేళ్ల సంవత్సరాలు అణిచివేత ఏ విధంగా ఉందో అర్థమవుతోందని అన్నారు. అరాచక పాలన, నిరంతరం నిఘా, నియంతృత్వ పోకడలు ఇవి మన ఆగ్రహానికి ప్రధాన కారణమని తెలిపారు. ఇలాంటి అణచివేత ఉండబట్టే తెలంగాణ ప్రజలు ఒక్కటై కేసీఆర్ని ఓడించారని కోదండరాం పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ సెక్రటేరియట్ వరకు ఒకే రకమైన వాతావరణం ఉందన్నారు. సంఘాలు అనేవి మన మీద జూలు విదల్చడానికి ఉండకూడదు. అవి మన హక్కులను, మనల్ని సంరక్షించేవిగా ఉండాలని తెలిపారు.



# తెలంగాణ గురుకుల విద్యార్థులకు బిగ్ అలర్ట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యా సంస్థల సొసైటీలోని వనపర్తి, కరీంనగర్ అగ్రికల్చర్ మహిళా కాలేజీల్లో బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సుల ప్రవేశానికి ఈ నెల 8న కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని సోసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య బట్టు తెలిపారు. కౌన్సిలింగ్ వివరాలు కేటగిరీల వారీగా వెబ్ సైట్ (https://mjptbcwreis.telangana.gov.in) లో ఇచ్చామని, దరఖాస్తు చేసుకున్న అమ్మాయిలు పూర్తి వివరాల కోసం వెబ్ సైట్‌ను సందర్శించాలని ఆయన తెలిపారు.అగ్రిసెట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి రెండో విడత కౌన్సెలింగ్, ఎంసెట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి మూడో విడత కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఎంసెట్ , అగ్రిసెట్ లో వచ్చిన ర్యాంక్‌తో పాటు గురుకుల అగ్రికల్చర్ డిగ్రీ కాలేజ్ సీట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారే ఈ కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ఆయన సూచించారు. వెబ్ సైట్‌లో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం అన్ని సర్టిఫికెట్లతో హాజరుకావాలని డాక్టర్ మల్లయ్య బట్టు సూచించారు

# లచ్చన్నకు అభినందనలు

**హోటల్ ఎల్లాలో ప్రత్యేక భేటీ**



**ధర్మపురి, విశాలభారతి:** నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గ కాంగ్రెస్ యువ నాయకులు వావిలాల జగదీశ్వర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్ ఎమ్మెల్యే క్యాంపునకు చేరుకున్న లక్ష్మణ్ కుమార్ ని బుధవారం కలిసి పలు అంశాలను చర్చించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో నియోజకవర్గంలో జరిగే అభివృద్ధిపై చర్చించారు. ముఖ్యంగా పార్టీ కార్యకర్తలకు అండగా ఉండేందుకు చేపట్టాల్సిన అంశాలను కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ వివరించినట్లు జగదీశ్వర్ తెలిపారు. కొత్తగా ఏర్పాటైన జగిత్యాల జిల్లాలో పార్టీ పూర్వ వైభవం కోసం అధిష్టానం అనుసరించే ప్రణాళికలను, తాజా ఎన్నికల్లో పెరిగిన ఓట్ల శాతం, గత ప్రభుత్వం అవలంభించిన విధి విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డితో కలిసి ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న తెలంగాణ నూతన సిఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లు, నూతన సెక్రటేరియట్, సీఎం ఛాంబర్ ను సందర్శించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల్లో కుప్పకూలుతుంది

- **ఆ తర్వాత బీజేపీ ప్రభుత్వం వస్తుంది**
- **గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్**

**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలదొక్కుకోలేదని.. ఆరు నెలలు లేదా ఏడాది మాత్రమే ఉంటుందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ఆ తర్వాత కుప్పకూలిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ చేసిన గుంతలు పూడ్చడానికే సమయం పడుతుందని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చిందని మండిపడ్డారు. త్వరలోనే రాష్ట్రంలో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి రాజాసింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి అంబేద్కర్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. ప్రధాని మోదీ అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటారని అన్నారు. కాంగ్రెస్ ఆయన్ను గౌరవించలేదని విమర్శించారు. రాష్ట్రంలో రావణ రాజ్యం అంతమైందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రజలను మోసం చేశారని అందుకే ఈ ఎన్నికల్లో ఓడించి ఫామ్హౌస్కు పంపించారని రాజాసింగ్ తెలిపారు.





# హాయ్ నాన్న' ఎమోషనల్ హై ఇచ్చే వెరీ హ్యాపీ ఫిల్మ్

## నేచురల్ స్టార్ నాని

నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్ గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రుతి హాసన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి (CVM), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై భారీ అంచనాలని పెంచాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'హాయ్ నాన్న' డిసెంబర్ 7న గ్రాండ్ గా విడుదలౌతుంది. ఈ నేపథ్యంలో హీరో నేచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. 'హాయ్ నాన్న' చాలా హ్యాపీ ఫిల్మ్ అండీ. 'జెర్సీ' చూసి బయటికి వచ్చినప్పుడు ప్రేక్షకుల్లో ఒక రకమైన ఎమోషన్ వుంటుంది. కానీ హాయ్ నాన్నకి మాత్రం ప్రేక్షకులు నవ్వులతో బయటికి వస్తారు. ఈ ఆనందంలోనే మనసుని హత్తుకునే ఎమోషన్ హై వుంటుంది. నేను ఇమేజ్ కోణంలో చూడను. కథ నచ్చిందనే దసరా చేశాను. కథ నచ్చిందనే ఇప్పుడు హాయ్ నాన్న చేశాను. దసరా ని ఎంజాయ్ చేశాను. ఇప్పుడు హాయ్ నాన్నని కూడా ఎంజాయ్ చేశాను. ప్రేక్షకులకు కూడా తప్పకుండా ఎంజాయ్ చేస్తారనే నమ్మకం వుంది. హాయ్ నాన్న అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా. టార్గెట్ ఆడియన్స్ కి ఇది ఫేవరేట్ ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్ గా నిలుస్తుంది. దర్శకుడు శౌర్యువ్ ఈ కథ చెప్పినప్పుడే చాలా హై ఇచ్చింది. యాక్షన్ సినిమాల్లో ఒకరకమైన ఎనర్జీ వుంటుంది. యానిమల్ తో సహా ఈ ఏడాది వచ్చిన చాలా యాక్షన్ సినిమాలు కావాల్సిన దానికంటే ఎక్కువగానే స్పైసీ ని పంచాయి. అయితే స్పైసీ తర్వాత స్వీట్ క్రేవింగ్ వుంటుంది. ఆ స్వీట్ ని ఇచ్చే సినిమాలే లేవు. హాయ్ నాన్న ఆ లోటుని తీరుస్తుంది. ఈ ఏడాది అన్ని ఐటమ్స్ పెట్టారు కానీ ముగించే ఐటెం నేను పెడతా (నవ్వుతూ). మంచి సినిమా చేయడమే కాదు దాన్ని ప్రేక్షకుల వద్దకు తీసుకెళ్ళాలి. 'సినిమా బావుండాలి.. మనం చెప్పగానే చుసేస్తారా'అనే ఆలోచన వుండేది. కానీ దసరాతో అది మారింది. సినిమా బావుండటంతో పాటు మనవంతుగా ఆ సినిమా గురించి చెప్పాలి. సినిమా పేరు నానుతూవుంటే సినిమాపై ఆసక్తిపెరుగుతుందని ఆలోచన మొదలైయింది. దసరాతో అది ప్రూవ్ అయ్యింది. హాయ్ నాన్న లాంటి బ్యూటీఫుల్ సినిమాకి ఇంకా అగ్రెసివ్ గా చేయాలని భావించాం. ఏదైనా సినిమాని చూసినప్పుడు అది నచ్చితే మొదట సోషల్ మీడియాలో సినిమాని అభినందిస్తుంది పోస్ట్ పెడతాను. తాజాగా వచ్చిన యానిమల్ కూడా అలా చేశాను. అది ఒక ప్రేక్షకుడిగా నా అనుభూతి. 'హాయ్ నాన్న'ని ఒక ప్రేక్షకుడిగా చూసినప్పుడు అదే గొప్ప అనుభూతి కలిగింది. అదే ఈ నమ్మకాన్ని ఇచ్చింది. వందశాతం. దసరా లాంటి కథలో నన్ను వూహించకున్నారా?..చేస్తే గానీ ఊహించలేం. బహుశా అంత కంటే మ్యాడ్నెస్ వున్న పాత్రలు చేస్తానేమో చెప్పలేం. అలాంటి సవాల్ తో కూడుకున్న పాత్రలు, కథలు వచ్చినపుడు వాటిని చేయడానికే ఇష్టపడతాను. యష్ణ పాత్రలో మృణాల్ ఠాకూర్ అద్భుతంగా నటించింది. తన పెర్ఫార్మెన్స్ కట్టిపడేస్తుంది. బేబీ కియారా సూపర్ కిడ్. తనది బ్రిలియంట్ మెమరీ. మా డైలాగులు కూడా చెప్పేస్తుంది. తన నటన మనసుని హత్తుకునేలా వుంటుంది..



# కుటుంబ సమేతంగా చూడదగ్గ వినోదాత్మక చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'

## హీరో నితిన్

నితిన్ , శ్రీలీల జంటగా నటించిన చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'. ఈ సినిమాకు వక్కంతం వంశీ దర్శకుడు. శ్రేష్ఠ్ మూవీస్, రుచిర ఎంటర్టైన్మెంట్స్, ఆదిత్య ఎంటర్టైన్మెంట్ మూవీస్ బ్యానర్ల మీద ఎన్ సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి నిర్మించారు. రాజ్ కుమార్ ఆకెళ్ల సమర్పకులుగా వ్యవహరించారు. ఈ మూవీ డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో బుధవారం నాడు నితిన్ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలివే.. రెండున్నరేళ్ల క్రితం వక్కంతం వంశీ గారు 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' లైన్ చెప్పారు. ఆ తరువాత స్క్రిప్ట్‌గా మారడానికి టైం పట్టింది. గత ఏడాది ఈ మూవీ షూటింగ్ ప్రారంభం అయింది. నా గత సినిమా సరిగ్గా ఆడకపోవడంతో ఈ ప్రాజెక్ట్ మీద నేను ఎక్కువగా ఫోకస్ పెట్టాను. ఈ మూవీలోని ప్రతీ సీన్, ప్రతీ డైలాగ్ వక్కంతం వంశీ గారే రాశాను. 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' చిత్రం పూర్తిగా వినోదాత్మకంగా ఉంటుంది. జూనియర్ ఆర్టిస్ట్ కారెక్టర్ పోషించాను. అలా అని వారికి ఉండే కష్టాలను చూపించలేదు. ఇప్పుడు ఆ కష్టాలను చూపించినా జనాలను చూడరు. ఎవరి కష్టాలు వారికే ఉన్నాయి. ఈ మూవీ పూర్తిగా ఎంటర్టైన్మెంట్ మోడ్‌లోనే ఉంటుంది. 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' మూవీలో స్క్రీన్ ప్లే కొత్తగా ఉంటుంది. హీరో కారెక్టరైజేషన్ చాలా డిఫరెంట్‌గా, కొత్తగా అనిపిస్తుంది. ఇప్పటి వరకు వక్కంతం వంశీ రాసిన కారెక్టర్లలో ఈ కారెక్టర్ ది బెస్ట్ అని చెప్పొచ్చు. ఇందులో ఫాదర్ అండ్ సన్ సెంటిమెంట్ కాకుండా ఫాదర్ అండ్ సన్ ఎంటర్టైన్మెంట్ ఉంటుంది. 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' కథ కొత్తది కాకపోయినా పాయింట్ కొత్తగా ఉంటుంది. మేకింగ్, స్క్రీన్ ప్లే కొత్తగా ఉంటుంది. ఇలాంటి ఫుల్ లెంగ్త్ ఎంటర్టైన్మెంట్ సినిమా ఈ మధ్య కాలంలో రాలేదని మా అభిప్రాయం. ఆ భర్తీని ఈ సినిమా ఫుల్ ఫిల్ చేస్తుంది. కుటుంబమంతా చూడదగ్గ వినోదాత్మకంగా చిత్రంగా తెరకెక్కించాం. 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' కథను వంశీ ఎన్ని సార్లు చెబుతూ ఉన్నా.. విన్న ప్రతీసారి నవ్వుతూనే ఉన్నాను. నాకు ఈ కథ, ఆ ఎంటర్టైన్మెంట్ పార్ట్ అంత బాగా నచ్చింది. కథ విన్నప్పుడే కాదు.. తెరపైకి వచ్చాక కూడా అంతే వినోదాత్మకంగా అనిపించింది.



# ఎల్లో ఎల్లో బ్యూటీ ఫెల్లో

ఎప్పుడో రెండు దశాబ్దాల క్రితం ఇండస్ట్రీలో అడుగు పెట్టిన శ్రియ శ్రియా సరన్ ఇంకా కూడా తన అందంతో, అభినయంతో ప్రేక్షకులను మెప్పిస్తూ ఉంది. ఒక వైపు పెళ్లి, పిల్లలతో సంసార జీవితాన్ని చాలా ఆనందంగా సాగిస్తున్న శ్రియ సరన్ మరో వైపు తన అభిమానులను నెటిజన్స్ ను, తన ఫాలోవర్స్ ని ఎంటర్ టైన్ చేసేందుకు అందమైన ఫోటోలను షేర్ చేస్తోంది. ఇప్పటికీ తెలుగు, హిందీ భాషలతో పాటు ఇతర భాషల సినిమాల్లో కూడా నటిస్తూ బిజీగా ఉంది. ఒకప్పటి మాదిరిగా స్టార్ హీరోలకు జోడీగా నటించే ఛాన్స్ దక్కకున్నా కూడా శ్రియ అందంకు తగ్గట్లుగా మంచి పాత్రలు మరియు మంచి సినిమాలు వస్తూనే ఉన్నాయి. అందకు కారణం సోషల్ మీడియాలో శ్రియ షేర్ చేసే ఫోటోలు అనడంలో సందేహం లేదు. Also Read - డాటర్ ని చూసి డాడీకి బోర్ కొట్టేసిందా? తాజాగా మరోసారి శ్రియ తన అందంతో ఫ్యాన్స్ ను ఎంటర్ టైన్ చేసింది. ఎల్లో డ్రెస్ లో క్లీ వేజ్ షో చేస్తూ క్లోజప్ లో మరింత అందంగా శ్రియ కనిపిస్తోంది అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మరో పదేళ్ల పాటు శ్రియ కి హీరోల పక్కన హీరోయిన్ గా నటించే అవకాశాలు రావాలని ఈ ఫోటోలు చూస్తే అనిపిస్తుందని ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎల్లో ఎల్లో డర్టీ ఫెల్లో అని కాకుండా శ్రియ సరన్ ను ఇలా ఎల్లో డ్రెస్ లో చూస్తూ ఉంటే ఎల్లో ఎల్లో బ్యూటీ ఫెల్లో అనాలి అనిపిస్తోందని కూడా కొందరు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి శ్రియ వయసు పెరుగుతున్నా కూడా మరింత అందంగా కనిపిస్తుందని ఈ ఫోటోలు మళ్లీ నిరూపించాయి.

# తమని ఎంతగానో అభిమానించే అభిమాని కోసం ఒక సెలబ్రిటీ ఆడే ఆట ఉస్తాద్



## హీరో మంచు మంచు మనోజ్

రాక్ స్టార్ మంచు మనోజ్ హోస్ట్‌గా 'ఉస్తాద్' ర్యాంప్ ఆడిద్దాం.. పేరిట సరికొత్త టాక్ షో ప్రేక్షకులని అలరించనుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ టాక్ షో డిసెంబర్ 15 నుంచి ఈటీవీ విన్‌లో ప్రసారం కానుంది. ఈనేపథ్యంలో ప్రోమో రిలీజ్ ఈవెంట్ ని చాలా గ్రాండ్ గా నిర్వహించారు. ప్రోమో రిలీజ్ ఈవెంట్ లో మంచు మనోజ్ మాట్లాడుతూ.. ఏడేళ్ళ గ్యాప్ తర్వాత ఏడు అడుగులేసి మళ్ళీ ఇండస్ట్రీలోకి రావడం చాలా ఆనందంగా వుంది. ఇంతకుముందు సినిమాలు చేయాలనే ప్యాషన్, గోల్ తో చేశాను. ఈ ఏడేళ్ళు మీరు చూపించిన భాధ్యతగా మారింది. ఇప్పుడు ప్యాషన్ కంటే భాధ్యతతో వచ్చాను. గ్యాప్ తీసుకున్నందుకు ఫ్యాన్స్ నన్ను క్షమించాలని కోరుతున్నాను. కానీ సారి థౌజండ్ కాదు లక్ష కోట్లవాలా పటాకులు పేలబోతున్నాయి. అలాంటి టీం దొరికింది. ఈటీవీ నుంచి రామోజీరావు గారు, బాపినీడు గారు, సాయి కృష్ణ, నితిన్, సాయి కిరణ్ అలాగే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి టీజీ విశ్వ ప్రసాద్ గారు ,వివేక్ కూచిబొట్ల గారు ఎంతో సపోర్ట్ చేశారు. ఈ షో కాన్సెప్ట్ నాకు చాలా నచ్చింది. ఇదొక సెలబ్రిటీ గేమ్ షో. తమని ఎంతగానో అభిమానించే ఫ్యాన్ కోసం ఒక సెలబ్రిటీ ఆడే ఆట ఇది. ఫ్యాన్ కోసం సెలబ్రేటీ ఆట ఆడి వాళ్ళకు డబ్బు ఇవ్వడం అనేది చాలా గొప్ప కాన్సెప్ట్. ఈ ఆటలో సెలబ్రిటీ గెలుచుకున్న మొత్తాన్ని ఆ అభిమానికి ఇచ్చేస్తాం. అదే ఈ షో స్పెషాలిటీ. ప్రైజ్ మనీ వచ్చేసి.. రూ.50 లక్షలు, స్పెషల్ గిఫ్టలు కూడా ఉంటాయి. ఫ్యాన్స్ కి దగ్గరగా ఉండొచ్చు అనే ఉద్దేశంతో ఈ షో మొదలుపెట్టాం. ఈషో అంతా ఒక కుటుంబంలా పెరుగుతుంది. షో అద్భుతంగా వచ్చింది. ఇది ఆరంభం మాత్రమే. మళ్ళీ పుట్టాను మీ ముందుకు వచ్చాను. కమ్ బ్యాక్ అనగానే చాలా అవకాశాలు వచ్చాయి. అయితే ఏదైనా కొత్తగా చేయాలనే తపన ఎప్పుడూ వుంది. ఆ తపనతోనే ఈ షో ఒప్పుకున్నాను. కలిసి ముందుకు వెళ్దాం ర్యాంప్ ఆడిద్దాం. అందరికీ ధన్యవాదాలు'' తెలిపారు.

# 'బబుల్‌గమ్' నుంచి 'జాను' పాట విడుదల



శ్రీ

వెరీ ట్యాలెంటెడ్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో యంగ్ హీరో రోషన్ కనకాల తన తొలి చిత్రం 'బబుల్‌గమ్' ప్రమోషనల్ మెటిరయల్ తన నటనా నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకున్నాడు. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా, మేకర్స్ మూడవ సింగిల్ జాను పాటని విడుదల చేశారు. చరణ్ పాకాల చాలా స్టైలిష్‌గా ఉండే మనసుని హత్తుకొని మెలోడీని కంపోజ్ చేశారు. అనంత శ్రీరామ్ సాహిత్యం ప్రేమకథలోని బాధను, హీరో హార్ట్ బ్రేక్ ఎమోషన్ ని అద్భుతంగా వర్ణిస్తుంది. లిరిక్స్ లో చాల డెప్త్ వుంది. పాట మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా వుంది. ఈ అందమైన మాంటేజ్ నంబర్ ని జావేద్ అలీ పాడారు. పాటలో చక్కని ఎక్స్‌ప్రెషన్స్‌తో రోషన్ కనకాల మరోసారి ఆకట్టుకున్నాడు. మానస చౌదరి అతని ప్రేయసిగా నిపించింది. పాటలాగా విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. శ్రీచరణ్ పాకాల డిఫరెంట్ ట్రాక్‌లతో ఆల్బమ్‌ని స్కోర్ చేశాడు. మొదటి పాట పెప్పీ నంబర్ అయితే, రెండవ పాట సెల్ఫ్ రెస్పెక్ట్ ర్యాప్. మూడో పాట మనసుని హత్తుకునే మెలోడీ.



# రెగ్యులర్ షూటింగ్‌లో రశ్మిక 'ది గర్ల్ ఫ్రెండ్'

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రెగ్యులర్ షూటింగ్ తాజాగా హైదరాబాద్ లో ప్రారంభమైంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ , మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. విద్య కొప్పినేని, ధీరజ్ మొగిలినేని నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రెగ్యులర్ షూటింగ్ తాజాగా హైదరాబాద్ లో ప్రారంభమైంది. సెట్ లోకి లో అడుగుపెట్టిన హీరోయిన్ రశ్మికకు దర్శకుడు రాహుల్ రవీంద్రన్, నిర్మాతలు ఎస్ కేఎన్, దీరజ్ మొగలినినేని, విద్య కొప్పినేని వెల్ కమ్ చెప్పారు. రశ్మిక, సినిమా టీమ్ కు అల్లు అరవింద్ తన బ్లెస్సింగ్స్ అందజేశారు. 20 రోజుల పాటు సాగే ఈ షెడ్యూల్ లో రశ్మికతో పాటు కీలక నటీనటులు పాల్గొంటారు. రశ్మిక మందన్న లీడ్ రోల్ లో నటిస్తున్న వైవిధ్యమైన ప్రేమ కథా చిత్రమిది. ఒక సూపర్ హిట్ సినిమాకు పనిచేస్తున్న పాజిటివ్ ఫీలింగ్, కాన్ఫిడెన్స్ తో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించింది "ది గర్ల్ ఫ్రెండ్" మూవీ టీమ్.

# 'వధువు' లోని ప్రతి ఎపిసోడ్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది: టీమ్




డిస్నీ ప్లస్ హాట్ స్టార్ అందిస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ "వధువు". ఈ వెబ్ సిరీస్ లో అవికా గోర్, నందు, అలీ రెజా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎస్వీఎఫ్ బ్యానర్ లో శ్రీకాంత్ మొహ్తా, మహేంద్ర సోని నిర్మాణంలో దర్శకుడు పోలూరు కృష్ణ రూపొందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి "వధువు" వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో "వధువు" హైలైట్స్ తెలిపారు వెబ్ సిరీస్ టీమ్. యాక్టర్ నందు మాట్లాడుతూ నేను సవారీ, బొమ్మ బ్లాక్ బస్టర్ సినిమాల తర్వాత మరో ఇంట్రెస్టింగ్ మూవీ కోసం వెయిట్ చేస్తున్న టైమ్ లో హాట్ స్టార్ నుంచి వధువు ఆఫర్ వచ్చింది. బెంగాలీలో సీజన్ 2, సీజన్ 3 కూడా ఉన్నాయి. మీరెవరూ ఆ సిరీస్ లు చూడకండి. మన "వధువు" సిరీస్ లు వాటి కంటే చాలా బాగుంటాయి. ఒక ఫ్యామిలీలో మెంబర్స్ ఇంత డిఫరెంట్ గా ఎలా ఉన్నారు, ఇంత సస్పీషియస్ గా ఎందుకు ఉన్నారు అనేది మీకు ఆసక్తి కలిగిస్తుంది. ఇదే కాదు "వధువు" సీజన్ 2 ఇంకా బిగ్గర్ కాన్వాస్ లో ఉంటుంది. ఈ సిరీస్ లో నటించేప్పుడు చాలా ఎంజాయ్ చేశాం. షూట్ అయిపోయినా మేము బయటకు వెళ్లేవాళ్లం కాదు. అదే సెట్ లో మరో రెండు మూడు గంటలు మా క్యారెక్టర్స్ గురించి మాట్లాడుకుంటూ ఉండేవాళ్లం. హాట్ స్టార్ మనకున్న పెద్ద ఓటీటీ ప్లాట్ ఫామ్. అలాంటి ప్లాట్ ఫామ్ చేస్తున్న ఒరిజినల్స్ లో నేను లీడ్ రోల్స్ చేస్తుండటం హ్యాపీగా ఉంది. ప్రశాంత్ వర్మ కథతో మరో హాట్ స్టార్ స్పెషల్ సిరీస్ చేయబోతున్నా. అలాగే బెక్కం వేణుగోపాల్ గారి ప్రొడక్షన్ లో నేను అవికా కలిసి సినిమా చేస్తున్నాం. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. అన్నారు దర్శకుడు పోలూరు కృష్ణ మాట్లాడుతూ బెంగాలీ వెబ్ సిరీస్ ఇందును "వధువు"గా మేము రీమేక్ చేశాం. ఒరిజినల్ వెబ్ సిరీస్ చూసినప్పుడు ఆ కథలోని సోల్ నాకు బాగా నచ్చింది. అయితే మన నేటివిటీకి తగినట్లు క్యారెక్టర్స్ డిజైన్ చేసుకున్నాం. ఒరిజినల్ కు మన సిరీస్ కు చాలా డిఫరెన్స్ ఉంటుంది. పేరుకే ఇది బెంగాలీ రీమేక్ అని చెప్పుకోవాలి. ఇందుకోసం మా టీమ్ అంతా పర్ ఫెక్ట్ గా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేసుకున్నాం. ఫస్ట్ ఎపిసోడ్ లో అవికా పెళ్లై అత్తవారింటికి వస్తుంది. సెకండ్ ఎపిసోడ్ నుంచి అసలు కథ మొదలవుతుంది. అవికా అత్తవారింటికి ప్రేక్షకుల్ని కూడా తీసుకెళ్తాం. అంత గ్రిప్పింగ్ గా సిరీస్ ఉంటుంది. సెకండ్ ఎపిసోడ్ నుంచి 7వ ఎపిసోడ్ వరకు అంతే క్యూరియస్ గా కథ సాగుతుంది. 7వ ఎపిసోడ్ కిక్ ఇచ్చేలా ఉంటుంది. "వధువు" సిరీస్ ను మీరు బాగా ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాం. అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.